TIMES OF VARTHA (04-02-24)rFF_times of varha main (13-2).qxd 2/4/2024 6:15 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | ఆదివారం, 04 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 210 | పేజీలు 09 | వెల : 6/-

నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

- సిఎం రేవంత్ అధ్యక్షతన సమావేశం
- అసెంబ్లీ సమావేశాలు, హామీలపై చర్చించే ఛాన్స్

హైదరాబాద్,ఫిబ్రవరి3 : తెలంగాణ కేబినేట్ భేటీ ఆదివారం సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరునుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు పనులతో పాటు, వచ్చే అసెంబ్లీ సమావేశాలపై భేటీలో చర్చించనున్నారు. అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. అలాగే వివిధ శాఖల్లో గత ప్రభుత్వంపు అవినీతిపైనా చర్చించేందుకు అవసరమైన సమాచారాన్ని సేకరించి పెట్టనున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి తొలి బడ్జెట్ సమావేశాలు నిర్వహణకు సిద్ధమవుతున్నారు. ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్టు చెబుతున్నారు. అంతకుముందు ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ఈ మంత్రి వర్గ సమావేశంలో ఎన్నికల్లో ఇచ్చిన పలు కీలక హామీలపై చర్చించడంతోపాటు అమలుకు నిర్ణయం తీసుకునే అవకాశముంది. వీటిలో రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేసే అంశాలపై మంత్రివర్గంలో చర్చించనున్నారు. ఈ రెండు పథకాలతోపాటు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుక దోహదం చేసినవిగా భావిస్తున్న మరో రెండు, మూడు పథకాలపై మంత్రి వర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే చాన్స్ ఉంది. కేబినెట్ భేటీలో చర్చించాల్సిన అంశాలపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి ఈ సమావేశాలు ఉండనున్నాయి. తొలి ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం ఉంటుంది.

మిగతా 8లో..

తెలంగాణ రాకుంటే రేవంత్ ఎక్కడ?

- తెలంగాణ కోసం కెసిఆర్ చేసిన త్యాగాలు మరిచారా
- దేశంలో అత్యంత సంస్కారహీనమైన నేత రేవంత్
- భద్రాచలం బిఆర్ఎస్ సమీక్షలో హరీష్ రావు విమర్శలు

8లో..

కాంగ్రెస్ రాగానే కరెంట్ పోతోంది

- గత పదేళ్లలో కరెంట్ పోయిన దాఖలా లేదు
- గ్రామీణ ఓటర్లు మోసపోయి కాంగ్రెస్‌కు ఓటేశారు
- మైదరాబాద్ ప్రజలు అభివృద్ధి చూసి ఆదరించారు
- కూకట్‌పల్లి సమీక్షలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి3 : హైదరాబాద్ నగరంలో జరిగిన అభివృద్ధి చూసి గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అయితే మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మారని కేటీఆర్ ఆరోపించారు. పదేళ్లలో కరెంట్ పోలేదని.. కానీ ఇప్పుడు కాంగ్రెస్ రాగానే కరెంట్ పోతుందన్నారు. శనివారం కూకట్‌పల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. డిసెంబర్9న రైతులను లోన్లు తెచ్చుకోవాలని అన్నారని.. ఇప్పటి దాకా రుణమాఫీ చేయలేదని అన్నారు. డిసెంబర్ 9, జనవరి 9 పోయింది ఫిబ్రవరి 9 వచ్చింది ఇంకా రుణమాఫీ కాలేదంటూ ఎద్దేవా చేశారు. 500 రూపాయల బోనస్ రైతులకు ఇస్తామన్నారు ఇవ్వలేదన్నారు. 70 ఏళ్ల వ్యక్తి కేసీఆర్‌ను నోటికొచ్చినట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. సీఎం స్థాయి మరిచి కేసీఆర్‌ను తిడుతున్నారని మండిపడ్డారు. మార్చి 17 తర్వాత రేవంత్ రెడ్డికి గట్టి సమాధానం ఇస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని అంటున్నారన్నారు. పదేళ్లు మోడీ తమకు సహకరించకపోయినా తాము ఇచ్చిన హామీలు నెరవేర్చామని అన్నారు. 29 వేల లీటర్ల వరకు మంచినీటిని ఉచితంగా ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని చెప్పుకొచ్చారు. ఇప్పుడు మంచి నీటికి చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. 'మన కోసం తెగించి కొట్లాడే ఎంపీలు ఉండాలని... దూ దూ బసవన్నలు కాదన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో అన్ని నియోజక వర్గాలను గెలుచుకున్నామన్నారు. ప్రజల తీర్పే శిరోధార్యమన్నారు. ఇప్పుడు ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. రైతులు రైతుబందు కోసం ఫోన్‌ల వైపు చూస్తున్నారన్నారు. ఫ్రీ బస్‌తో మహిళలు కొట్లాడుకుంటున్నారని.. పథకం మంచిదే.. కానీ బస్‌లను పెంచాలని సూచించారు. ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల

మిగతా 8లో..

రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేస్తాం

- పటిష్టమైన విధానాన్ని రూపొందిస్తున్నాం
- మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి3 : తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం గడిచిన పది ఏళ్లలో రెవెన్యూ శాఖను, యంత్రాగాన్ని, వ్యవస్థను, దుర్వినియోగ పరిచిన విధానాన్ని, జరిగిన తప్పులను సరిచేసి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఈ ప్రభుత్వం తగు చర్యలకు ఉపక్రమించిందని, ఆ దిశలో పటిష్టమైన విధానాన్ని రూపొందిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారం కేరళ ప్రభుత్వ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి కె.రాజన్, ఆ రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ కార్యదర్శి సాంబశివరావ్, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ కూడా పాల్గొన్నారు. కేరళ రాష్ట్రంలో అమలవుతున్న హౌసింగ్ స్కీమ్‌తో పాటూ రెవెన్యూ విభాగం పనితీరు, వాటి వివరాలను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటూ అభివృద్ధి సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంలో రాష్ట్ర రెవెన్యూ యంత్రాంగం పాత్ర కీలకమైనదని, అదే విధంగా ప్రభుత్వానికి ప్రజలకు రెవెన్యూ శాఖ వారధిగా ఉంటుందని ఈ విభాగం సమర్థవంతంగా పనిచేసినప్పుడే ప్రజలకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు, అకాంక్షలు నేరవేరి ప్రభుత్వం కోరుకున్న ఫలితాలు లభిస్తాయని, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

ఇంద్రవెల్లి సభతో బిఆర్ఎస్ నేతల కళ్లు బైర్లు

- అందుకే విమర్శలు చేస్తేన్నారు
- ప్రియాంక రాకపైనా కవిత అక్కసు
- ప్రియాంక కాలిగోటికి కూడా కవిత సరిపోరు
- ఘాటుగా స్పందించిన మంత్రి సీతక్క

మిగతా 8లో..

హైదరాబాద్,ఫిబ్రవరి3 : ప్రియాంక గాంధీ చేతు లమీదుగా మహిళలకు 500కే గ్యాస్ సింలిండర్ పథకం అమలు చేస్తే అడ్డుకుంటామని, నల్లబెలూన్లు

బిఆర్ఎస్‌ను బొందపెట్టడం ఆ ఇద్దరితోనే కాలేదు

- ఇప్పుడు రేవంత్‌తో ఏమవుతుంది: వినోద్ కుమార్

కరీంనగర్,ఫిబ్రవరి 3 : తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని బొందపెడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి కోమట్‌రెడ్డి మాట్లాడుతు న్నారని.. వీరిద్దరి గురువులైన చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలతోనే కాలేదని.. వీళ్లిద్దరితో ఏమవుతుందని మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభ కార్యక్రమానికి మాజీ మంత్రి గంగుల కమలాకర్, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ.. రాష్ట్రం కోసం పదవులను తృణపాయంగా వదిలేసిన చరిత్ర బీఆర్ఎస్‌దన్నారు. పార్లమెంట్‌లో ఇద్దరం ఎంపీలం ఉండి తెలంగాణ కోసం పోరాటం చేసినట్లు గుర్తు చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కోటి ఎకరాలకు సాగునీళ్లు ఇస్తామంటే నవ్వారని.. కృష్ణ, గోదావరి నదులపై పాలమూరు-రంగారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టులు కట్టి లక్షల ఎకరాలకు సాగునీళ్లిచ్చిన ఘనత బీఆర్ఎస్

మిగతా 8లో..

గ్యాస్ పథకం ప్రారంభానికి ప్రియాంకను ఎలా ఆహ్వానిస్తారు

- ఇంద్రవెల్లి సభతో ఎంత ఖర్చు పెట్టారో చెప్పాల్సిందే
- ఛార్డెడ్ ఫ్లైట్లలతో తిరుగుతూ ప్రజాధనం వృదా చేస్తున్న సిఎం
- పూలే విగ్రహం కోసం 12న ఇందిరాపార్క్ వద్ద ధర్నా
- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత

8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 04-02-2024

శివ దీక్ష స్వాముల పీఠం వద్ద ప్రత్యేక పూజలు..

నేడు శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరానున్న శివ స్వాములు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ ఏకచెక్రేశ్వర శివాలయంలో శివస్వాములు శివదీక్ష సేవాసమితి ఏకచక్రపురం ఆధ్వర్యంలో శనివారం స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా బోధన్ ఏసీపీ కిరణ్ కుమార్ పాల్గొని శివ స్వాముల పీఠం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు వడ్డించి స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఏసీపీ కిరణ్ కుమార్ ను శివ స్వాములు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా నేడు ఉదయం శివ స్వాములు పాదయాత్రగా శ్రీశైలానికి బయలుదేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రామేశ్వర రావు,బొప్పాపురం హనుమాండ్లు చారి, నర్సింగ్ అప్ప,సుంకిని విరేశం,గణేష్,నిలకంఠం తదితరులు పాల్గొన్నారు.

మీ అందరి ఆశీర్వాదం... అందరి సమిష్టి కృషితోనే అభివృద్ధి...

మీరు ఆశీర్వదిస్తే అవకాశం ఇస్తే మళ్లీ సదా మీ సేవలోనే.. బోయినపల్లి నరసింహారావు

అనుక్షణం విద్యార్థుల బాగు కోరే మహానుభావుడు...

తోటపల్లి గ్రామంలో సర్పంచ్‌కు ఘన సన్మానం..

విద్య కైరండి... దేశ భవిష్యత్తు కోసం వెళ్లండిని హితవు పలికిన సర్పంచ్...

టైమ్స్ ఆఫ్ వార్త - సిద్దిపేట జిల్లా ప్రతినిధి

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజున సర్పంచ్ బోయినపల్లి నర్సింగరావు రావుని, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భగా పాఠశాల సిబ్బంది, పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ...పాఠశాలలో ఎటువంటి సమస్య వచ్చిన విద్యార్థుల బాగు కోరి.. తక్షణమే స్పందిస్తూ ఆ సమస్యను పరిష్కరించే దిశగా వారి కృషి అమోఘమని కొనియాడారు. ప్రతి ప్రోగ్రాం లో చిన్న పిలుపుమేరకు తక్షణమే హాజరై పిల్లల బాగోగులు చూసేవారని. విద్యా విధానంలో విద్యార్థులను ప్రోత్సహించడంలో సర్పంచ్ శభాష్... అనే పేరును మండల వ్యాప్తంగా తీసుకువచ్చి గ్రామంలో మరో అత్యున్నత స్థానంలో నిలబడిన మహోన్నత వ్యక్తి.. గణతంత్ర దినోత్సవం,ఆగస్టు 15 లాంటి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహిస్తూ... విద్యార్థులు చదవాలి ఎదగాలి అనే తన తపనతో ప్రతి విద్యార్థి ముందడుగు వేయాలని వారికి ప్రోత్సాహం బహుమతులను అందజేస్తూ.. స్టడీ మెటీరియల్ తోపాటు స్నాక్స్ అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రతి విద్యార్థిని పోటీ పరీక్షల్లో అత్యుత్తమైన ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు బహుమతితోపాటు ప్రోత్సాహాలను పలువురు దాతలతో సహాయం లో తన వంతు సహాయాన్ని అందిస్తూ పిల్లల సంక్షేమం కోసం కృషి చేశారని కొనియాడారు. ఆర్వో వాటర్ ప్లాంట్ కూడా పాఠశాలకు సర్పంచ్ కృషి ద్వారా విద్యార్థులకు అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ.. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఇప్పుడు మా గ్రామ పాఠశాల సిబ్బంది చాలా మంచి వారని వారు పిల్లలను చూసుకునే విధానం నాకు బాగా నచ్చింది అని, ఉపాధ్యాయులు తమ పిల్లల మీద ఇంత శ్రద్ధ చూపిస్తారో లేదో కానీ మన పాఠశాల విద్యార్థుల పైన అంత మంచి శ్రద్ధ చూపిస్తారని,ఇలాంటి ఉపాధ్యాయులు మా గ్రామ విద్యార్థులకు దొరకడం చాలా అదృష్టం అని అన్నారు. అంతేకాకుండా పాఠశాలకు ఎప్పుడూ ఏ విధమైన అవసరం ఉన్న నన్ను సంప్రదించండి అని, నేను తప్పక స్పందిస్త అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నలగోండ నర్సయ్య, ఎంబరి సతీష్, యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి మండలంలో గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించాం

ఎంపీడీవో భీమ్ సింగ్ వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు గత రెండు రోజుల క్రితం సర్పంచుల పదవీకాలం ముగించడంతో ప్రతి రెండు గ్రామాలకు ఒక స్పెషల్ అధికారిని నియమించి పరిపాలన దక్షత చేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలోనూ మంచినీటి సౌకర్యం పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయుటకు ప్రత్యేక అధికారులచే పంచాయతీ సెక్రెటరీ లతో 12 మంది స్పెషల్ అధికారులతో నియమించడం జరిగిందన్నారు. ఎంపీడీవో సిబ్బంది టైపిస్ట్ దశరథ పరువు అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తుంగతుర్తి నూతన ఎస్సీ సెల్ గ్రామ శాఖ కమిటీ

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ గారి ఆదేశానుసారం తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్ గారి ఆధ్వర్యంలో తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎస్సీ సెల్ ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులు బొంకూరి రమేష్ , ఉపాధ్యక్షులు మల్లెపాక నగేష్, తడకమళ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి తడకమల్ల సైదులు, తడకమల్ల రాంబాబు, కోశాధకారి మరికంటి అశోక్, తడకమల్ల రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ దంతలపల్లి సుందర్ , తడకమల్ల వెంకన్న , సోషల్ మీడియా బొంకూరి రంజిత్ అన్నెపూరి పోషయ్య, ముక్యసలహా దారులు మల్లెపాక చంద్రయ్య కొండగడుపుల ఎల్లయ్య బొంకూరి రవి తప్పెట్ల శ్రీను తడకమల్ల సుధాకర్ తడకమల్ల బాబు మల్లెపాక శ్రీను, ఈ కార్యక్రమంలో చింతకుంట్ల వెంకన్న మండల పార్టీ ఉపాధ్యక్షులు,బొంకురి జలంధర్ తడకమల్ల పరశురాములు, చింతకుట్ల విఠల్ మల్లెపాక నగేష్ తడకమల్ల నవీన్,తడకమళ్ళ కిరణ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

16న జరిగే దేశవ్యాప్త సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఎన్ ఆర్ భవన్ లో పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు భూమన్న మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎస్బిఐ లో షేర్లను అమ్మి ప్రైవేటీకరణ చేయనున్నారనీ, ఇది ప్రజా ద్రోహం అవుతుందనీ అంటూనే 10 సంవత్సరాల కాలంలో దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చారని, ఆ చట్టాలను ఉపసంహరించుకోవాలని 13 నెలల పాటు రైతులు ఉద్యమం చేపట్టారన్నారు. అదేవిధంగా ఎన్నో ఏళ్ల నుంచి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మార్చే విధంగా ఈ ప్రభుత్వ విధానాలు కొనసాగుతున్నాయన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు కార్మికులకు రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎం. శివకుమార్, ఐ ఎఫ్ టి యు నగర నాయకులు జెల్లా మురళి, మోహన్, శంకర్, రాజు, ఎల్లప్ప, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ జిల్లాసుపత్రిలో గైనకాలజీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న (1) సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుకు కాంట్రాక్టు పద్ధతిలో పని చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత గల గైనకాలజీ స్పెషలిస్టు అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 5లోపు పట్టణంలోని జిల్లా ఆసుపత్రి నందు సమర్పించాలని తెలిపారు. 06న నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బోధన్ జిల్లా ఆసుపత్రి సిబ్బందికి 10నుండి 11గంటల వరకు తమ జిరాక్స్ దరఖాస్తు పత్రాలు అందజేయాలన్నారు. అదే రోజు సాయంత్రం 4గంటలకు ఒరిజినల్ విద్యార్హత ధ్రువ పత్రాలతో జిల్లా కలెక్టర్ చాంబర్ లో ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు.

ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ అలీ షబ్బీర్

శుభాకాంక్షలు తెలిపి అభినందించిన మంత్రులు, ప్రజాప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రభుత్వ సలహాదారుగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనార్టీ శాఖలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా షబ్బీర్ అలీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్ అలీకి మంత్రి జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తోపాటు పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, ఫెరోజ్ ఖాన్, సురేష్ షెట్కార్, కల్వకుంట్ల రమ్యారావు, నేరెళ్ల శారద, నిజామాబాద్ మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, గడిల శ్రీరాములు, పలువురు ఐఏఎస్ అధికారులు, నిజామాబాద్ జిల్లా నాయకులు, కామారెడ్డి జిల్లా నాయకులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నికల నిర్వహణ పై సంపూర్ణ అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

జిల్లాలో చక్కటి అధికారుల బృందం ఉందని, అందరు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కృషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కితాబిచ్చారు. శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ డిప్యూటీ కలెక్టర్లు అసోసియేషన్ నూతన డైరీని అదనపు కలెక్టర్ చంద్రమోహన్, ఆర్.డి.ఓ. లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు అంశాలను ప్రస్తావిస్తూ జిల్లాలో శాసనసభ ఎన్నికలను సజావుగా నిర్వహించామని, ఇదే స్ఫూర్తితో రాబోయే పార్లమెంటు ఎన్నికలలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ఈ నెల 8 న ఓటరు తుది జాబితా ప్రకటించనున్నందున ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకై వచ్చిన క్లెయిమ్స్ అన్నింటిని 7 లోగా పూర్తిగా పరిష్కరించి తప్పులులేని ఓటరు జాబితా సిద్ధం చేయాలన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికలకు నోడల్ అధికారులను మార్చామని, వారంతా ఎన్నికల నిర్వహణపై సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఓటరుగా ఉన్న వారు ఓటు అవకాశాన్ని కోల్పోకుండా ఎంప్లాయిస్ డేటా బేస్ లో తప్పనిసరిగా ఎపిక్ వివరాలు నమోదు చేయాలని, వివరాలను వెంటనే అందించాలని అధికారులకు సూచించారు. ఓటరు తుది జాబితా అనంతరం భారత ఎన్నికల కమీషన్ ఎప్పుడైనా సమీక్షించవచ్చని, అధికారులు సంసిద్ధులుగా ఉండాలన్నారు. జిల్లాలో 3,4 మండలాలలో ధరణిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిసారించడం వల్ల ఎంతో పురోగతి సాధించామన్నారు. విద్యార్థులకు ఆదాయ, కుల ధ్రువీకర జారీకై ప్రత్యేక డ్రైవ్ చేపట్టేలా చూడాలని ఆర్.డి.ఓ.లకు సూచించారు. ప్రతి శాఖ చెడపడుతున్న కార్యక్రమాలలో ప్రగతి కనిపించాలని, పక్కా ప్రణాళికతో లక్ష్య సాధనకు కృషిచేయాలన్నారు. నియోజక వర్గం అభివృద్ధి నిధుల క్రింద అభివృద్ధి పనులను గుర్తించి చేపట్టడంతో పాటు వచ్చే వేసవిదృష్ట్యా మంచినీటి ఇబ్బంది తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టరేట్ తోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో మరమత్తులు, నిర్వహణ కోసం నియోజక వర్గ ప్రత్యేక నిధుల వినియోగించవలసినదిగా కలెక్టర్ అధికారులకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అమలు చేయబోయే మరోరెండు పథకాల అమలుపై అధికారులు సమగ్ర వివరాలతో సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ.లు శ్రీనివాస్ రెడ్డి, మన్నే ప్రభాకర్, భుజంగం, సిపిఒ రాజారామ్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి దయానంద్, భూగర్భ జల శాఖ ఎడి సతీష్ యాదవ్, పశు సంకవర్ధక శాఖాధికారి సింహ రావు, మత్స్య శాఖ సహాయ సంచాలకులు వరదా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారులు సమర్ధవంతంగా సేవలు అందించాలి

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి

ఈ నెల 7 నుంచి 15 వరకు జీ.పీలలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

వీడియో కాన్ఫరెన్స్ లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డి. అనసూయ దిశానిర్దేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమితులైన స్పెషల్ ఆఫీసర్లు తమ బాధ్యతలను గుర్తెరిగి ప్రజలకు సమర్ధవంతంగా సేవలందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సూచించారు. పంచాయతీరాజ్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ హన్మంతరావు లతో కలిసి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, సంభందిత శాఖల అధికారులు, గ్రామ పంచాయతీల స్పెషల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సర్పంచ్ ల పదవీకాలం ముగిసిన నేపద్యంలో ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించినందున వారు అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు సంతృప్తికర స్థాయి లో సేవలు అందించాలని హితవు పలికారు. స్పెషల్ ఆఫీసర్లకు వారి అధికారాలు, బాధ్యతల గురించి పరిపూర్ణంగా తెలియజేసేందుకు వీలుగా అవగాహన కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. ముఖ్యంగా వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి ఎద్దడి ఉత్పన్నం కాకుండా, ఇంటింటికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కార్యోన్ముఖులు చేశారు. మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించడం, క్లోరినేషన్, పైప్ లైన్ లీకేజీల మరమ్మత్తులు వంటి ప్రతి అంశంపై దృష్టి సారించాలన్నారు. వీటితో పాటు మొక్కల పెంపకం, తడి-పొడి చెత్త వేరుచేయడం, నర్సరీల నిర్వహణ, పన్ను వసూళ్లు వంటి బాధ్యతలను పక్కాగా నిర్వర్తిస్తూ, ఆయా పనులను నిశితంగా పర్యవేక్షణ జరపాలన్నారు. ముఖ్యంగా ఈ నెల 7 నుంచి 15 వ తేదీ వరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టి పల్లెలన్నీ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టి ఆదర్శంగా నిలిచిన ఉత్తమ గ్రామ పంచాయతీలను ఎంపిక చేసి పండుగ వాతావరణంలో సన్మానించాలని కలెక్టర్లకు సూచించారు. యువత, మహిళలను స్పెషల్ డ్రైవ్ లో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారకుండా గ్రామ ప్రగతిలో మమేకం అయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. కాగా, నాగోబా, మేడారం వంటి జాతరలు జరిగే ప్రదేశాలలో ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేలా, తద్వారా ప్రకృతి పర్యావరణానికి హాని కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడడానికి ముందే గ్రామీణ నీటి సరఫరా, ఉపాధి హామీ పథకాల పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా, జెడ్పి సీఈఓ గోవింద్, డీఆర్డీఓ చందర్, డీపీఓ జయసుధ, పంచాయతీరాజ్ ఇంజినీర్లు బావన్న, శంకర్, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ విభాగం అధికారి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 04-02-2024

సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను పకడ్బందీగా రూపొందించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్‌జిల్లా ప్రతినిధి

సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను పకడ్బందీగా రూపొందించాలని, త్రాగునీరు కొరత రాకుండా ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క)అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో వేసవి కాలంలో నీటి ఎద్దడి పై పటిష్టమైన ప్రణాళిక రూపొందించేందుకు హైదరాబాద్ నుండి పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా, ములుగు కలెక్టర్ కార్యాలయం నుండి పి.ఆర్. కమిషనర్ హనుమంతరావుతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లు, సంబంధిత జిల్లా అధికారులతో, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారులకు అవగాహన కార్యక్రమం చేపట్టి పారిశుధ్యం, నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి బెల్ట్ షాప్ లు, గంజాయి, గుట్కా, వంటి దూరలవాట్లపై యువతకు సందేశం ఇస్తూ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులను పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ గ్రామాలలో నీటి కొరత రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. జాతర లలో భక్తులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించేందుకు స్వయం సహాయక సంఘ మహిళలకు ఆర్డర్స్ ఇవ్వాలన్నారు. రోడ్లు పరిశుభ్రంగా ఉంచడం, మొక్కలు నాటించడం, నర్సరీలు నిర్వహణ జరగాలన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా మాట్లాడుతూ... ఇంటింటి చెత్త సేకరణ తరలింపు పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి నీటి ట్యాంక్ లను శుభ్ర పరచడం, డ్రైన్స్ పరిశుభ్ర పరచడం, బ్లీచింగ్ చెల్లించడం చేపట్టాలన్నారు. పాఠశాలల విద్యార్థులకు అందించే యూనిఫామ్ ల తయారు ను స్వయం సహాయక సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వివరిస్తూ...ప్రత్యేక అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించి

త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిషన్ భగీరథ, పంచాయతీ శాఖలతో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే గ్రామపంచాయతీ కార్యకలాపాలన్ని సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం చేపట్టి గ్రామాలను చైతన్య పరుస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో, జడ్పి సి.ఏ.ఓ.రమాదేవి, డి.ఆర్.డి.ఓ.సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి సురేష్, మిషన్ భగీరథ అధికారులు సురేందర్, కృష్ణారెడ్డి, మహిళ శిశు సంక్షేమ అధికారి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి విభాగం నూతన కమిటీలకై కేటీఆర్ కు వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ విద్యార్థి విభాగం బిఆర్ఎస్ యూత్ వింగ్ స్థానంలో నూతన విద్యార్థి విభాగం, యూత్ వింగ్ కమిటీలను ఏర్పాటు చేయవలసిందిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు వినతి పత్రం సమర్పించారు. కూకట్పల్లి నియోజకవర్గ కార్యకర్తల ముఖ్య సమావేశం శనివారం ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్ లో ఎమ్మెల్యే కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ యువ నాయకుడు భత్తుల చైతన్య యాదవ్ నేతృత్వంలో ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతన విద్యార్థి కమిటీ, మరియు యూత్ వింగ్ కమిటీలను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ కేటీఆర్ కి వినతి పత్రం అందించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కేటీఆర్ త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా నూతన కమిటీలను వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి చైతన్య యాదవ్, సంతోష్ యాదవ్, ఉడిగి మహేష్, అఖిల్ యాదవ్, ఫణి, విశ్వనాథ్ రెడ్డి, లోకేష్ రెడ్డి, భాస్కర్, జీవన్, వరాహ, నందు, భీమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు...

కేంద్ర ప్రభుత్వం 2024 - 25 కేంద్ర బడ్జెట్లో

ప్రభుత్వ విద్యారంగానికి నీటి మీద బుడగల్లా నిధులు కేటాయించడం సరికాదు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

2024 - 25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి నీతి మీద బుడగలాంటి తీరులో ప్రవేశపెట్టడం సరికాదని భారత విద్యార్థి ఫెడరేషన్ విమర్శించింది. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జి జి కాలేజ్ ముందు బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించిందని వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2024 - 25 సంవత్సరానికి సంబంధించి కేంద్ర బడ్జెట్ 47 లక్షల 65 వేల 768 కోట్లు ఉంటే అందులో ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధి కోసం కేవలం 2.61 శాతం అనగా ఒక లక్ష 24 వేల 36 కోట్లు మాత్రమే కేటాయించిందని, ఈ అరకొర నిధులతో ఏ రకంగా అభివృద్ధి జరుగుతుందో కేంద్ర ప్రభుత్వమే చెప్పాలని అన్నారు. అదేవిధంగా కొఠారి కమిషన్ ప్రకారము కేంద్ర బడ్జెట్లో 10 శాతం నిధులు కేటాయించాలని ఉంటే 2.6% కేటాయించి అందులో యు జి సి కి గతం కంటే 60 శాతం నిధులను తక్కువగా కేటాయించడం, ఐఐఎంలకు 300 కోట్లు, ఉన్నత విద్యకు 47619 కోట్లు, పాఠశాల విద్యకు 73008 కేటాయించి, యధావిధిగా కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని విస్మరించిందని అన్నారు. అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానం 2020 లో కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తామని మాటల వరకే పరిమితమై, పనులు మాత్రం నీటి మీద బుడగల్లా ఉ

న్నాయని అన్నారు. అదేవిధంగా నవోదయ స్కూల్ గానీ, త్రిబుల్ ఐటీలు గాని, ఎన్ఐటీలు గాని, కేంద్ర విశ్వవిద్యాలయాలు గాని, పెండింగ్ లో ఉన్న ఫెలోషిప్ గురించి గాని ప్రస్తావించకపోవడం బాధాకరమని అన్నారు. అంతేకాకుండా ప్రైవేటు యూనివర్సిటీలకు విచ్చలవిడిగా పర్మిషన్ ఇస్తు ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేసే కుట్రలను విద్యార్థులందరూ తెప్పిగొట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించే రకంగా చర్యలు తీసుకోకపోతే తీవ్రమైన ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు వేణు, దీపిక, నగర నాయకులు సంతోష్ సందేశ్, అశ్విని, రమ్య, శ్రీహరి, రాజు, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎస్సి,ఎస్టీ,బీసీ,మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారుగా షబ్బీర్ ఆలీ భాధ్యతలు స్వీకరణ

శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన, మహమ్మద్ షబ్బీర్ ఆలీని వారి కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజ కవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి శాలువాతో సత్కరించి,పుష్పగుచ్చాన్ని అందించి శు భాకాంక్షలు తెలియచేసిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్..

ర్యాలీగా బయలుదేరి హైదరాబాద్ వెళుతున్న మండల కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా దరఖాస్తు చేయడానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సతీమణి, అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క భారీ ర్యాలీగా బయలుదేరి వెళుతున్న సందర్భంగా చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చింతకాని మండలం నుంచి భారీగా కాంగ్రెస్ నాయకులు,వివిధ అనుబంధ అధ్యక్షులు, అభిమానులు కార్యకర్తలు బయలుదేరి వెళ్లడం జరిగింది.

రాష్ట్రస్థాయికి మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ప్రణవి అనే విద్యార్థిని సోషల్ స్టడీస్ జిల్లాస్థాయి టాలెం ట్ టెస్ట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలి పారు. శనివారం బాన్సువాడలో నిర్వ హించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల విద్యార్థిని ప్రణవి తోపాటు గైడ్ టీచర్ లింగమయ్యను అభిన ందించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉ పాధ్యాయులు చిత్ర, రాజశేఖర్లు పాల్గొన్నారు.

కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత దారుణం

జూరాల ప్రాజెక్ట్ వద్ద నిరసన తెలిపిన బండ్ల

గద్వాల,ఫిబ్రవరి3 : కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడంపై గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. గద్వాల జిల్లాలోని జూరాల జలాశయంపై ధర్నాకు దిగారు. పార్టీ కార్యకర్తలు, రైతులతో కలిసి బరాజ్‌పై బైటాయించి నిరసన వ్యక్తంచేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. కేఆర్ఎంబీ పరిధిలోకి ఉమ్మడి పాలమూరు జలాశయం వెళ్తే భవిష్యత్‌లో కృష్ణనది పరివాహక ప్రాంతాల్లో తీవ్ర ఇబ్బం దులు తప్పవన్నారు. ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభు త్వ నిర్ణయంతో గద్వాల నియోజకవర్గంలోని చెరువులు ఎండిపోవడంతోపాటు ఉమ్మడి పాల మూరు జిల్లా ఎడారిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు జీవితాలని నాశనం చేసుకోవద్దు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివ నగర్

ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్ డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పద్మజివాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల హక్కులు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణ, సామాజిక మాధ్యమల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగం యువత విద్యార్థులు. అంశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు అమృత రాజేందర్ మాట్లాడుతూ ఒకప్పుడు పట్టణాలకు పరిమితం అయిన మాదక ద్రవ్యాల వినియోగం నేడు గ్రామాలకు ఇంటిలోకి వచ్చింది మాద క ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు యువత తమ ఉజ్వల భవిష్యత్తును ఇబ్బంది కర పరిస్థితులలో తీసుకెళ్తున్నారు. ఈ వ్యసనాల వల్ల కుటుంబాలకు కుటుంబాలు రోడ్డున పడు తున్నాయి, సామజిక మాధ్యమాలు నేటి పరిస్థితులలో వినియోగం విపరీతంగా పెరిగి పోయింది విద్యార్థులు తెలిసి తెలియని వయస్సులో ఆకర్షణ ఆనందం వ్యామోహం లో ఉండి వారి జీవితాలను ఇతర వ్యక్తులకు తాకట్టు పెడుతున్నారు ఎక్కువ సమయం సామాజిక మాధ్యమాల్లో గడపకుండ చదువుపై దృష్టి సారించాలని సూచించారు.బాలికలకు సమస్యలు వస్తే ధైర్యంగా ఎదుర్కోవాలని, టోల్ ఫ్రీ నంబర్ లు సైబర్ క్రైమ్ 1930, చైల్డ్ లైన్ 1098, మహిళా హెల్ప్ లైన్ 181 సమస్యల్లో ఉన్నప్పుడు సంప్రదించండిని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంస్థ ప్రతినిధులు రవళి, సంజీవ్, సంతోష్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

రాష్ట్ర సలహాదారులు గా బాధ్యతలు స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనారిటీ శాఖలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా మహమ్మద్ షబ్బీర్ అలీ శనివారం బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్ అలీకి మంత్రి జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, ఫెరోజ్ ఖాన్, సురేష్ షెట్కర్, నేరెళ్ల శారద, పలువురు ఐఏఎస్ అధికారులు, నిజామాబాద్ జిల్లా నాయకులు, కామారెడ్డి జిల్లా నాయకులు, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

పాత్రికేయులు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి..

నమస్తే దిన పత్రిక క్యాలెండరు ఆవిష్కరణలో కాంగ్రెస్ నేత శేరి సతీష్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

పాత్రికేయులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరీ సతీష్ రెడ్డి పేర్కొన్నారు. కూకట్పల్లికి చెందిన నమస్తే పత్రిక జర్నలిస్ట్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ను శేరి సతీష్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయుని వృత్తి కత్తి మీద సాము లాంటిదని, నిజాలను నిర్భయంగా రాస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో. పాత్రికేయులు రాజ్ కుమార్,నాగన్న, వెంకట్,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా

రాందేవ్ రావ్ ఆసుపత్రి సర్వైకల్ క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్ కార్యక్రమం

ఇలాంటి సేవలు అందరికి చేరాలని రాందేవ్ ఆసుపత్రికి 60 వేల విరాళం అందజేసిన మెరుగు సుచరిత

సుచరిత కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేసిన ఆసుపత్రి యాజమాన్యం..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా రాందేవ్ రావ్ ఆసుపత్రి సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ కార్యక్రమంలో భాగంగా రాందేవ్ రావు ఆసుపత్రి దత్తత తీసుకున్న పాఠశాల లలోని 9 నుండి 15 సంవత్సరంలోపు ఉన్న బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం ఉచితంగా వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది. ప్రతి బుధవారం, శనివారము నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా 18 నుండి 45 సంవత్సరాల లోపు ఉన్న రాందేవ్ రావు ఆసుపత్రి సిబ్బందికి కూడా ఉచితంగా మూడు డోసుల సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఉ చితంగా ఇవ్వడం జరిగింది. ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టడంతో బాచుపల్లి కి చెందిన మెరుగు సుచరిత, తన తల్లి విజయ వాణి, పిల్లలు నిషిత్, నియతి పేర్ల మీద, ఇలాంటి సేవలు మరి కొంతమందికి చేరాలని 60 వేల రూపాయలను రాందేవ్ రావ్ ఆసుపత్రి యాజమాన్యానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా రాందేవ్ రావు ఆసుపత్రి యాజమాన్యంతో పాటు డాక్టర్ ఛాయాదేవి విరాళం అందజేసిన మెరుగు సుచరితకు, ఆమె కుటుంబాన్ని అభినందించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 04-02-2024

పోలీస్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్, వాలీ బాల్ టోర్నమెంట్ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండలంలోని పోలీస్,ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద క్రికెట్,వాలీబాల్ క్రీడలు నిర్వహించనున్నట్లు సాయికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ క్రీడలు వల్ల జర్నలిస్టులకు అధికారులకు మంచి పరిచయాలు ఏర్పడతాయని అన్నారు.అలాగే క్రీడలు శరీర ధారుఢ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేల్రాద్రి మాట్లాడుతు ఈ మండలంలో తొలిసారిగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ పెట్టడం చాలా సంతోషకరమైన అన్నారు. క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గించి ఉల్లాసాన్ని ఉత్తేజనిస్తాయని అన్నారు. క్రీడాకారులు క్రీడాభిమానులు ఈ క్రీడలను తిలకించేందుకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

పేదల ఇంటి పై దౌర్జన్యం దౌస్టికంలో కొంతమందితో బెదిరింపులు

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ నియోజకవర్గం మోతె మండల కేంద్రంలోని నిరుపేదలకు చెందిన ప్రభుత్వం భూమి లో గత పది సంవత్సరాలుగా గుడిసె వేసుకుని జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన సోమపంగు లక్ష్మి సురేష్ ల కుటుంబ సభ్యులైన సురేష్ తల్లి ఆకాలంగా మృతి చెందటంతో కర్మకాండలు చేసి బతుకు దెరువు కోసం హైదరాబాద్ కు వలస వెళ్లి కొంత కాలం కూలీ పనులు చేసి తిరిగి ఇంటికి వచ్చే వరకు యల్లెంకి హరిప్రసాద్ అనే వ్యక్తి ఆక్రమించి మాపై దౌర్జన్యం చేస్తున్నారని భాదితులు వాపోతు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు మా గుడిసె ను కూలగొట్టి ప్లాట్ లో రాతి స్తంభాలు వేసి పెన్సింగ్ చేసి మా పై పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టారని గ్రామంలో కొంత మంది తో బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు గడిసిన పది సంవత్సరాలుగా మేము గుడిసె వేసుకుని జీవిస్తున్న మమ్ములను నిరశ్రాయులను చేసిన మాకు న్యాయం చేయాలని కోరారు

గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక అధికారులు

ఎంపీడీవో భీమ్ సింగ్ వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు గత రెండు రోజుల క్రితం సర్పంచుల పదవీకాలం ముగించడంతో ప్రతి రెండు గ్రామాలకు ఒక స్పెషల్ అధికారిని నియమించి పరిపాలన దక్షత చేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలోనూ మంచినీటి సౌకర్యం పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయుటకు ప్రత్యేక అధికారులచే పంచాయతీ సెక్రెటరీ లతో పాటు 12 మంది స్పెషల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన మొదలవనుండగా మరో ఆరు నెలల తర్వాతనే రాష్ట్రంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నది. అప్పటి వరకు ప్రత్యేక అధికారులే పాలన చేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో చేపట్టాల్సిన ఆరు గ్యారెంటీలపై మొదట దృష్టి పెట్టింది. ఆ గ్యారెంటీలు అమలు చేసే లోపే పార్లమెంట్ ఎన్నికలు రానున్నాయి. పార్లమెంట్ ఎన్నికలు అయ్యాక కొత్త ప్రభుత్వం స్థానిక రిజర్వేషన్లు మార్చాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత పాత రిజర్వేషన్లే అయితే జూన్ లేదా జూలైలో ఈ పల్లె పోరు జరుగనున్నది. ఒక వేళ రిజర్వేషన్లు మార్చాలి అంటే మరోసారి చట్టం చేయాల్సి ఉండే అవకాశం ఉన్నందున మరికొంత ఆలస్యం కానుంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారుగా షబ్బీర్ బాధ్యతలు

అభినందించిన మంత్రులు జూపల్లి, పొంగులేటి

హైదరాబాద్,ఫిబ్రవరి3 : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన మహ మ్మద్ అలీ షబ్బీర్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బీఆర్ అంబే ద్కర్ సచివాలయంలోని కార్యాల యంలో ప్రార్థనల అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టారు.రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సలహాదారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్‌ను రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు, బీసీ కమిషన్ చైర్మన్ కఅష్ణ మోహన్ రావు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.షబ్బీర్‌ను కలిసిన వారిలో న్యూ ఢిల్లీలో ప్రభుత్వ సలహాదారు మల్లు రవి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్, గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి నవీన్ నికోలస్, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే

కరెంట్ కష్టాలు, నీటి కష్టాలు..

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

పార్లమెంట్ ఎన్నికలతో పార్టీ కి పూర్వవైభవం తీసుకురావాలి : కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని శనివారం కూకట్‌పల్లిలోని ఎన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ హామీలను నెరవేర్చకుండా పాలన సాగిస్తున్నదని అన్నారు. తాము వంద రోజుల పాటు వేచి చూస్తామని, ఇచ్చిన హామీల ను నెరవేర్చకుంటే ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమాలు చేపడు తామని తెలిపారు. ఫ్రీ బస్ పథకానికి తాము వ్యతిరేకం కాదని, కానీ సరైనన్ని బస్సులు లేకుండా పథకం అమలు చేయటం వల్ల బస్సులలో ప్రయాణించే మహిళలు, పురుషులు ఇబ్బం దులకు గురవుతున్నారన్నారు. ఫ్రీ బస్ పథకం వల్ల ఆటో డ్రైవ ర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ రోజు వరకు 16 మం ది ఆత్మహత్య చేసుకున్నారని, రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు ప్రతి నెల పదివేల రూపాయలు సహాయం అందించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో తెలంగాణ గళం వినిపించాలంటే రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థులను ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఈనాడు కూకట్పల్లి నియోజకవర్గంలో భారీ మెజారిటీతో తాను గెలిచాను అంటే దానికి కేటీఆర్,నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి ,సంక్షేమమే ముఖ్య కారణమని అలాగే ఎంతో నిబద్ధతతో పనిచేసే కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే నాకు అండగా ఉ ండి ఇంత మెజారిటీ సాధించడానికి కృషి చేశారని వారిని ఎప్పటికీ మర్చిపోనని.. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజక వర్గానికి గతంలో పదవుల పంపకం విషయంలో కొంత అన్యా యం జరిగిందని భవిష్యత్తులో కూకట్పల్లి నియోజకవర్గంకు పెద్దపీట వేయాలని కోరగా దీనికి కేటీఆర్ సానుకూలంగా స్పందించారు... అలాగే ఎంతో విజన్ ఉన్న నాయకుడు కేటీఆర్ అని భవిష్యత్తులో కాబోయే ముఖ్యమంత్రి ఆయనేనని అన్నారు.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి కూకట్పల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు.. కూకట్పల్లి నియో జకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా.. నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

నిస్వార్థంగా పనిచేయడం..అంకితభావం

ఇవే నన్ను భారతరత్నకు చేరువ చేశాయి

పురస్కార ప్రకటనపై అద్వానీ మనోగతం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి3: భారతరత్న పుర స్కారం వరించడంపై మాజీ ఉప ప్రధా ని, రాజనీతిజ్ఞుడు, బీజేపీ కురు వృద్ధు డు లాల్ కృష్ణ అద్వానీ తొలిసారి స్పం దించారు. అత్యంత వినమ్రత ,కృతజ్ఞ తతో ప్రదానం చేసిన 'భారతరత్న'ని తాను గర్వంగా అంగీకరిస్తున్నానని అ ద్వానీ అన్నారు. ఇది ఒక వ్యక్తిగా తన కు దక్కిన గౌరవం మాత్రమే కాదని, జీవితాంతం శక్తి మేరకు సేవ చేయ డానికి తాను అవలంబించిన ఆదర్శాలు, సూత్రాలకు కూడా దక్కిన గౌరవంగా భావిస్తున్నానని వ్యాఖ్యానించారు. 'నేను 14 సంవత్సరాల వయస్సు లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో వాలంటీర్‌గా చేరిన నాటి నుంచి జీవితంలో నాకు అప్పగించిన ప్రతి పనినీ నాకు ఇష్టమైన దేశం కోసం అంకితభావంతో, నిస్వార్థంగా సేవ చేశాను. 'ఇదం న మమ్' (ఈ జీవితం నాది కాదు. నా జీవితం నా దేశం కోసం) నా జీవితాన్ని ప్రేరేపించింది'.'భారత రత్న దక్కిన సంద ర్భంగా నేను సన్నిహితంగా పనిచేసిన ఇద్దరు వ్యక్తులు– పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయిలను కృతజ్ఞతతో స్మరిం చుకుంటున్నాను. ప్రజాజీవితంలో, నా ప్రయా ణంలో కలిసి పనిచేసిన లక్షలాది మంది నా పార్టీ కార్యకర్తలు, స్వయంసేవకులు, ఇతరులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.నా కుటుంబ సభ్యు లందరికీ, ముఖ్యంగా నా ప్రియమైన భార్య కమలకు ధన్యవాదాలు. వీరంతా జీవితంలో నాకు అండదండగా నిలిచారు. రాష్ట్రపతి ముర్ముకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. నాకు ఈ పురస్కారా న్ని అందించినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి మోదీకి ధన్యవాదాలు. మన దేశం గొప్ప తనం కీర్తి శిఖరాగ్రానికి పురోగమిస్తోంది' అంటూ ఎల్‌కే అద్వానీ ప్రకటన విడుదల చేశారు.

ఎమ్మెస్సి ఫారం గ్రామ పంచాయతీ పాలకవర్గానికి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సిఫారం గ్రామ పంచాయతీ పాలకర్యవర్గంకు గ్రామస్తులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సర్పంచ్ విజయ్ కుమార్ మాట్లా డుతూ... నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడ్డ తమ ఎమ్మెస్సిఫారం గ్రామ పంచాయతీకి మొదటి పాలక వర్గం కావడం తమ అదృష్టం అని,ఈ5సంవత్సరాల కాలాన్ని అభివృద్ధి కోసం తామంతా ఏకతాటిపై నిలబడి అనేక అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందని ఎమ్మెస్సిఫారం సర్పంచ్ కొక్కుల విజయ్ కుమార్ పేర్కొన్నారు.నూతనంగా ఏర్పడ్డ తమ గ్రామానికి మొట్టమొదటి సర్పంచ్ గా ఎన్నిక కావడం ఎంతో సంతోషాన్నిచ్చిందని అలాగే 5సంవత్సరాల కాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాలకవర్గం తోడ్పాటుతో విజయ వంతంగా పాలన అందించామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుభాష్ చంద్రబోస్, ఉ పసర్పంచ్ సమీర్ ఖాన్, సెక్రటరీ స్వప్నప్రియ,అబ్దుల్ బషీర్, షబానా బేగం, రుతమ్మ, లక్ష్మి, గంగజ్యోతి, మమత, నసీమా బేగం, కారోబార్ కృష్ణ, ప్రభుత్వ పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ టీచర్, ఆశావర్కర్ సంధ్య, గ్రామస్తులు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

పద్మశ్రీ దాసరి కొండప్పకు బలగం టీమ్ సన్మానం

లక్ష రూపాయాల నజరనానా అందచేత

హైదరాబాద్,ఫిబ్రవరి 3 : అంతరించి పోతున్న కళలకు జీవం పోసేందుకు కేంద్రం కళాకారులను ఆదరించి ఇటీవల పద్మ అవార్డులు ప్రకటించింది. బుర్ర వీణ కళకు తన జీవితాన్ని అంకితం చేసి, ఆ కళ పరిరక్షణకు కృషి చేస్తున్న నారాయణ పేట జిల్లా, దామర్ గిద్ద మండల కేంద్రానికి చెందిన దాసరి కొండప్పను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆయనకు సినీ ప్రముఖుల నుంచి తెలంగాణ కళాకారుల వరకు ప్రశంసలు అందుతున్నాయి..సన్మానాలు జరుగుతున్నాయి. తాజాగా బలగం సినిమా చిత్ర బృందం దాసరి కొండప్పను కలిసి సత్కరించింది.

ఎస్సి, ఎస్టీ మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారుగా మహమ్మద్ షబ్బీర్ అలీ

శుభాకాంక్షలు తెలియజేసిన కూకట్ పల్లి నియోజకవర్గం

బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ ఎస్సి ఎస్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రభుత్వ సలహాదారుగా భాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ షబ్బీర్ అలీ ని వారి కార్యాలయం లో కూకట్ పల్లి నియో జకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు మర్యాద పూర్వకం గా కలసి శాలువా తో సత్కరించి, పుష్ప గుచ్చాన్ని అందించి, ఈ మహోత్తరమైన పదవిలో మీరు విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ , హృదయ పూర్వక అభినంద నలు, శుభాకాంక్షలు, తెలియజేసారు..

పార్లమెంట్ స్థానానికి గాంధీభవన్‌లో అప్లికేషన్..

పార్లమెంట్ స్థానానికి నేను సైతం అంటున్న బండి రమేష్...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానానికి గాంధీభవన్ లో అప్లికేషన్ ఇవ్వడం జరిగింది. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున భారతదేశంలో అతిపెద్ద పార్లమెంట్ స్థానమైన మల్కాజ్గిరి పార్లమెంటు స్థానానికి పోటీకి సిద్ధమైన బండి రమేష్, పార్లమెంట్ స్థానానికి దేశంలోనే విశిష్ట స్థానం ఉంది. దీనికోసం ఎంతోమంది ప్రముఖులు,వ్యాపారవేత్తలు పోటీలో ఉన్నా గాని ప్రజల సంక్షేమం కోసం ప్రజల కోసం నేను సైతం అంటూ ముందు వరసలో సిద్ధంగా ఉన్న బండి రమేష్ పార్టీ ఏ నిర్ణయం, నియమ నిబంధనలు తీసుకున్న పార్టీ సిద్ధాంతాలకు నియమ నిబంధనలకు అనుకూలంగా వ్యవహరించడం తన ప్రథమ కర్తవ్యం గా భావిస్తున్నానని, ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 04-02-2024

సమాజ సేవకు మారుపేరుగా ఆర్యవైశ్యులు నిలుస్తున్నారు

హిందూ ధర్మాన్ని రక్షించడంలో ముందు వరుసలో నిలిచేది ఆర్యవైశ్యులే

మహారాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రజలకు సేవలు అందించడంలో, సమాజ సేవలోనూ ఆర్య వైశ్యులు మారుపేరుగా నిలుస్తున్నారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. మహా రాష్ట్ర పండరిపూర్ లోని ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన 3వ ఆర్యవైశ్య మహాసభ ప్రారంభోత్సవానికి రాష్ట్ర అటవీ, సాంస్కృతిక శాఖ మంత్రి సుధీర్ బౌ ముంగంటివార్ తో కలిసి ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటగా ముఖ్యఅతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి మహాసభలను ప్రారంభించారు. అనంతరం ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతు ఆర్యవైశ్యులు అంటేనే సేవకు మారు పేరని, హిందూధర్మాన్ని రక్షించడంలో, సమాజంలో తమవంతు సేవ చేస్తూ ఉంటారని, రాజకీయంగా మనం కొంత వెనకపడుతున్నామని, మనలో ఉన్న మేధావులు, యువత రాజకీయల్లోకి రావాలన్నారు. అందుకు ఆర్యవైశ్యులు అందరు ఒకటి కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలు నిస్వార్థంగా సేవ చేసే నాయకులు కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. నేను ఇందూర్‌లో గెలవడానికి, అక్కడ కాషాయాజెండా ఎగురావేయడానికి ప్రధాన కారణం నిరంతరంగా ప్రజలకు మా తల్లి తండ్రుల పేర్లతో చేస్తున్న సేవ కార్యక్రమాలే అని అన్నారు. స్వతంత్ర వచ్చి ఇన్ని ఏళ్ళు గడుస్తున్న అగ్రవర్నంలో ఉన్న పేదల గురించి ఎవరు ఆలోచించలేదని, కానీ అగ్రవర్ణాలలో ఉన్న పేదవాళ్ళని అర్థం చేసుకొని బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పించడం జరిగిందని అన్నారు. ఆర్యవైశ్య అభివృద్ధి కోసం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల నుండి సహాయ సహకారం ఉంటుందని అన్నారు. వైశ్యలలో ఎక్కువమంది వ్యాపారస్తులు ఉంటారని అయితే అంబానీ ఫ్యామిలీ ఆదర్శంగా తీసుకోవడంతో పాటు ఈ దేశం కోసం తమ ప్రాణాలు లెక్కచేయకుండా పని చేసిన మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు, లాల లాజపతి రాయి లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని మనం కూడా చరిత్ర పూటలలొ నిలిచిపోయే విదంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సమీర్ భావు కునావర్ ఎమ్మెల్యే, హింగన్‌ఘాట్ నియోజకవర్గం, గుబ్బా చంద్ర శేఖర్‌జీ చైర్మన్- ఆంధ్రప్రదేశ్ పర్యావరణ నిర్వహణ బోర్డు, సంపద, బచ్చు విలాస్ గుప్తాజీ తాత్కాలిక కమిటీ సభ్యుడు కాశీ అన్నసత్రం, నంద కుమార్ దత్తాత్రయ గదేవార్ మహారాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు, నిజామాబాద్ బీజేపీ జిల్లా ఉపా అధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకై మరో పోరాటానికి సిద్ధం కావాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

మేడి పాపయ్య నాయకత్వంలో మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య పిలుపుమేరకు తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో కొమ్ము సోమన్న అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు చింతా బాబు మాదిగ పాల్గొని పాపయ్య నాయకత్వంలో మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు తుంగతుర్తి నియోజకవర్గం లో మండలాల్లో గ్రామాలలో పాపన్న నాయకత్వాన్ని బలోపేతం చేస్తామన్నారు ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సాధించేవరకు మాదిగలంతా ఏకం కావాలని పేర్కొన్నారు.ఇప్పుడున్న ప్రభుత్వం డప్పు చెప్పుకు 5000 పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెటి లక్ష్మణ్ మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ, కొమ్ము సురేష్, మధు, శ్రీను రమేష్ పాల్గొన్నారు

శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఆవరణలో ఫుడ్ ఫెస్టివల్ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం బాన్సువాడ పాఠశాల ఆవరణలో శనివారం ఫుడ్ ఫెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ ఫుడ్ ఫెస్ట్ లో 50 మంది విద్యార్థులు ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. దీంట్లో 30 రకాల ఐటమ్స్ ఉన్నాయి, ఈ ఫుడ్ ఫెస్ట్ నందు పూర్తిగా హోం మేడ్ ఫుడ్స్ ని మాత్రమే తయారు చేసుకొని వచ్చారు. ఎలాంటి జంక్ ఫుడ్ పెట్టబడలేదు ,దీని యొక్క లాభాలు కూడా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. విద్యార్థులు భవిష్యత్తులో మేనేజ్మెంట్ స్కిల్స్ డెవలప్ అవుతాయని దీని ద్వారా చెప్పడం జరిగింది, విద్యార్థుల నుండి వారి అభిప్రాయం తెలుసుకునగా వారు ఎంతో ఉత్సాహంగా వారు తీసుకువచ్చిన పదార్థాలను అమ్మడం జరిగినది. తద్వారా వచ్చిన డబ్బులను అనాథ పిల్లల కొరకు ఖర్చు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ ఫుడ్ ఫెస్ట్ లో పాల్గొన్న విద్యార్థులలో అత్యధికంగా ఎవరి ఫుడ్ అమ్మడం జరిగిందో వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, మూడు బహుమతులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోషకులు, విద్యార్థినీ, విద్యార్థులు, ఆచార్యులు, ప్రధానాచార్యులు, పాల్గొనడం జరిగినది.

44వ జాతీయ రహదారిలో బ్లాక్ స్పాట్ స్థలాలను పరిశీలించిన పోలీస్ కమీషనర్

ప్రమాదాలకు నిలయమైన బ్లాక్ స్పాట్లపై పూర్తిస్థాయిలో అధ్యయనం

అనుమతి లేని దాబాలు, వ్యాపార సముదాయాలపై చర్యలు తీసుకోవాలి

అవసరం లేని చోట యూ టర్న్ లను మూసివేసి ప్రమాద సూచికను ఏర్పాటు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిదిలోని 44వ జాతీయ రహదారిలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్ స్థలాలను నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని దగ్గి అడవి ప్రాంతం నుంచి మెండోర పోలీస్ స్టేషన్ పరిధిలోని చాకిర్యాల్ చౌరస్తా వరకు గల 44వ జాతీయ రహదారిలో 71 కిలోమీటర్ల పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాలలో చాలా మంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని, ఆ ప్రమాదాలకు నిలయమైన ప్రదానమైన దాదాపు 12 బ్లాక్ స్పాట్లను పోలీస్ శాఖ, జాతీయ రహదారుల అధారిటి జిల్లా ట్రాన్స్పోర్టు శాఖ, ఐ రాడ్ విభాగం, ఫుడ్ సేఫ్టీ విభాగం తదితరుల ఆద్వర్యంలో సంయుక్తంగా అద్యాయనం చేశారు. ఇందుకుగాను కొన్ని యూ టర్న్ లను పూర్తిగా మూసివేయాలని, అనుమతిలేని దాబాలు, వ్యాపారా సాముదాయాల పై చర్యలు తీసుకోవాలని, గుర్తించిన ప్రదేశాలలో సర్వీసు రోడ్లు ఏర్పాటు చేయాలని అవసరం ఉన్న చోట వాహనాల వేగం తగ్గించడానికి తగు చర్యలు తీసుకోవాలని, కొన్ని ప్రదేశాలలో రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డు అమర్చాలని, ఏ వాహనాలైనా పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. హైవే రోడ్డుకు వచ్చే వాహనాలు తక్కువ వేగముతో ఆగి, వాహనాలు లేనప్పుడు ఎంట్రి కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్, అదనపు డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) ఎస్. జయ్ రామ్, ప్రొబేషనరి ఐ.పి.యస్ బి. చైతన్య రెడ్డి, డిప్యూటి ట్రాన్స్పోర్టు కమీషనర్ డాక్టర్ కె. వెంకటరమణ, నిజామాబాద్ ఎ.సి.పి కిరణ్ కుమార్, ట్రాఫిక్ ఎ.సి.పి నారాయణ, ఫూడ్ సేఫ్టీ డిసిగ్నేటెడ్ ఆఫీసర్ తారా సింగ్ నాయక్, నేషనల్ ఆథారిటి ఇందల్వాయి కన్సల్టెంట్ టి. రామారావు, నేషనల్ అథారిటి ఆర్మూర్ కన్సల్టెంట్ ప్రసన్న కుమార్, ఇందల్వాయి టోల్ గేట్ ప్రాజెక్టు మేనేజర్ అనిల్ కుమార్, గుంజల్ టోల్ గేట్ ప్రాజెక్టు మేనేజర్ ప్రణయ్ కుమార్, ఎమ్.వి.ఐ నిజామాబాద్ అశ్వంత్ కుమార్, ఎమ్.వి.ఐ ఆర్మూర్ వెంకట స్వామీ, ఐరాడ్ జిల్లా మేనేజర్ ఎమ్. వర్నిహోంత్, ట్రాఫిక్ సి.ఐ చందర్ రాథోడ్, డిచ్పల్లి సి.ఐ కె. మల్లేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సంతోష్ నగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ప్రత్యేక అధికారి డాక్టర్ జైపాల్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలం కొత్త బాదిగ్రామ పంచాయతి ప్రత్యేక అధికారి, డాక్టర్ జైపాల్ శనివారం సంతోష్ నగర్ పాఠశాల పర్యవేక్షించడం జరిగింది. ఆయన ఉపాధ్యాయుల బోధన ను, మధ్యాహ్న భోజనం అమలు తీరును, పాఠశాల పరిశుభ్రతను పరిశీలించడం, మధ్యాహ్నా భోజనాన్ని ,మెనూ ప్రకారం అందించాలని తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఏమైనా ఇబ్బందులు ఉంటే తనదృష్టికి తీసుకురాగలరాని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు హీరాలాల్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ క్రీడలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు

వినోద్ కుమార్ మెమోరియల్ పోటీలలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విక్కీ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ గ్రామీణ క్రీడలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్ అన్నారు. కబడ్డీ క్రీడకు సైతం ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. బాల్కొండ, మెండోర లలో యువ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినోద్ కుమార్ మెమోరియల్ స్మారక కబడ్డీ, వాలీబాల్ పోటీలను మెండోరా మండలాల పరిధిలో ఉన్న గ్రామాలలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి గ్రామ యువత ఆధ్వర్యంలో వినోద్ కుమార్ మెమోరియల్ స్మారక కబడ్డీ, వాలీబాల్ క్రీడలను నిర్వహించడం అభినందనీయవ ఎన్నారు. గ్రామీణ క్రీడాకారులు ప్రపంచవ్యాప్తంగా వివిధ క్రీడల్లో రాణించి భారతదేశ ఔనత్యాన్ని, గౌరవాన్ని తీసుకొచ్చేలా ప్రత్యేక సాధనలు చేస్తూ కృషి చేస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు నాగేంద్ర, జిల్లా ఉపధ్యక్షుడు మహేష్, చరణ్, నరేందర్ గౌడ్, క్రీడా ఉపాధ్యాయులు, యువకులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య పాఠశాలను వెంటనే మూసివేయాలి

బివిఎం, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు, ఎన్ఎస్యుఐ విద్యార్థి సంఘాల డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేకుండా విద్యను వ్యాపారం చేస్తూ పాఠశాలను నడుపుతున్నారని విద్యార్థి సంఘ నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా బి వి ఎం రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు అరుణ్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థ అయినటువంటి శ్రీ చైతన్య కామారెడ్డి జిల్లాలో అనుమతి లేకుండానే విద్యాసంస్థలు నడుపుతున్నారు. బ్రాంచ్ 1, బ్రాంచ్ 2 పేరులతో విద్యార్థుల నుండి వేలాది ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారం చేస్తున్నారన్నారు. శ్రీ చైతన్య పాఠశాల ఫ్లెక్సీలను చించి వేసారు. జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతి లేకుండా బస్సులను హైదరాబాద్, నిజామాబాద్ తదితర ప్రాంతాలకు తీసుకెళ్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించు కోకుండా శ్రీ చైతన్య యజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారు. అనుమతి లేని శ్రీ చైతన్య విద్యా సంస్థలను వెంటనే సీజ్ చేసి యజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బివిఎం జిల్లా అధ్యక్షులు బుల్లె ట్, ఎస్ ఎఫ్ ఐ కార్యదర్శి సమీర్, సంతోష్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి భరత్, టీంకు, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు చందు, దినేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఖడ్గమాలో వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని ఖత్ గావ్ గ్రామంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. 60 సంవత్సరాలు పైబడిన వారికి ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు, ఈసిజి నిర్వహించి ప్రత్యేక డాక్టర్ల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖత్ గావ్ మఠాధిపతి శ్రీ మల్లికార్జున స్వామి, డా ఉమాకాంత్, రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి దస్తిరామ్, రెడ్ క్రాస్ డివిజన్ వైస్ చైర్మన్ డాక్టర్ విక్రమ్ కుమార్, రెడ్ క్రాస్ బిచ్కుంద చైర్మన్ కోలావార్ కుమార్ సేట్, వైస్ చైర్మన్ రచ్చ శివకాంత్, రెడ్ క్రాస్ సభ్యులు డాక్టర్ నరసింహులు, హుండే బస్వరాజ్, హనుమాన్లు, ఖత్ గావ్ గ్రామ పెద్దలు, వైద్యులు, టెక్నీషియన్లు, ఏ యన్ యం లు, ఆశాలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణకార్మికులకు డెలివరీ మ్యారేజ్, సహజ మరణంకు పరిహారం పెంచాలి

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య పిలుపు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఏఐటీయూసీబాన్సువాడ డివిజన్ మహాసభ సిపిఐ కార్యాలయ ఆవరణలో శనివారం ఏఐటి యుసి డివిజన్ అధ్యక్షుడు దుభాస్ రాములు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్నారని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్ల కింద మార్చాలని వాటినిఉపసంహరించుకోవాలన్నారు, మూడు రైతు చట్టాలను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలని కార్మికులకు కనీస వేతనాలు, పిఎఫ్ ఈఎస్ఐ గ్రాచ్యూటీ చట్టాలు అమలు చేయాలని., భవన నిర్మాణ కార్మికుల కు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, వారికి ఇచ్చే మ్యారేజ్ కు 30 వేల నుండి లక్ష రూపాయలకు పెంచాలని, డెలివరీ కి 30 వేల నుండి 50 వేల రూపాయలకు పెంచాలని,యాక్సిడెంట్,కు ఆరు లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచాలని, నార్మల్ డెత్. కు లక్ష నుండి మూడు లక్షల రూపాయలకు పెంచాలని అంత్యక్రియలకు రూ.50 వేల పెంచాలని ఆయన నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.పై సమస్యల పరిష్కారం కోసం16వ తేదీ ఏఐటీయూసీ కార్మిక సంఘాలుఇచ్చిన పిలుపులో భాగంగా జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని బాన్సువాడ డివిజన్ పరిధిలో కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ ఎంపిక అధ్యక్షులు గా: దుభాస్ రాములు,ఉపాధ్యక్షులుగా: ధర్మ చిన్న సాయిలు, శివకు మార్, ప్రధానకార్యదర్శి: డి శంకర్, కార్యదర్శి: కామారుద్దీన్, శివాజీ వర్గ సభ్యులు గా రేణుక. గోపాల్. నాగయ్య. వడ్డేపు గంగాధర్. శ్రీకాంత్ . కమ్మరి రాములు. రాంబాయి . సువర్ణ. సిద్ధార్థ తదితరులతో నూతన డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుశీల, మేతరి గంగారాం, భూమయ్య, లింగమూర్తి, అశోక్ గౌడ్, సాయ గౌడ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 04-02-2024

జాతీయ సేవా పశు వైద్య శిబిరం విజయవంతం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

బోనకల్ మండలంలో జాతీయ సేవా పథకంలో భాగంగా తెలంగాణ పశు వైద్య విశ్వ విద్యాలయం పశు వైద్య కళాశాల మరియు పశుసంవర్ధక శాఖ ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో రావినూతల రామాపురం,గ్రామంలో పశు వైద్య శిబిరాలు ఘనంగా నిర్వహించినారు ఈ శిబిరంలో అధ్యాపక బృందం ప్రొఫెసర్ కళాశాల విద్యార్థులచే పశువులకు చికిత్సలు అందించినారు. ఈ శిబిరంలో తిరిగి కట్టే పశువులు, గర్భకోశ వ్యాధులు దూడలకు నట్టల నివారణ వివిధ రకాల వ్యాధుల పేడ పరీక్షలు నిర్వహించి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినారు ఈ సందర్భంగా వెటర్నరీ అధ్యాపక బృందం వెటర్నరీ కళాశాల విద్యార్థులు, జిల్లా పశు వైద్యాధికారులు మాట్లాడుతూ మేలైన పశుగ్రాసాల పోషక విలువలు పాల ఉత్పత్తి యాజమాన్యం పద్ధతులు వివరించారు, ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యుడు డాక్టర్ అన్వేష్ , వైద్య సిబ్బంది గోపాల్ రావు, నాగేంద్ర కుమార్,చిన్నయ్య, శ్రీకాంత్, బోనకల్ మండలంలోని గోపాలమిత్రులు నాగుల్ మీరా, కరీం, అశోక్, నాగేశ్వరావు, వాసు, వీరయ్య, సురేష్, ప్రవీణ్, త్రివేణి, పాల్గొన్నారు,

ధర్మమే గొప్పది పీఠాధిపతి శ్రీశ్రీశ్రీమాధవానంద సరస్వతి స్వామి జీ.

టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద

ధర్మాన్ని పాటించే వాడు ఎప్పటికి జయము కలుగుతుంది, పాటించనివాడు అపజయాన్ని పొందుతారు. మానవుడు ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత యుంది. భిచుకుందా లో బ్రాహ్మణ కుటుంబాలుసామూహికంగా ఏర్పాటుచేసిన పూజాలో పాల్గొన్న రంగంపేటశ్రీశ్రీశ్రీ పీఠాధిపతులు మాధవా నందసరస్వతి స్వామిజీ మాట్లాడినారు.మా మనస్సునుతమ అధీనంలో యుండి భగవంతునిసాన్నిధ్యం లోతరించితేమోక్షం లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ బ్రాహ్మణ బంధువులు, మరియు స్వామీజీ శిష్యులు, ప్రజలు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ పోస్టర్ల ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈ నెల 8న బీసీల డిమాండ్ల సాధన కోసం ఛలో ఢిల్లీ పిలుపులో భాగంగా జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చలో ఢిల్లీ పోస్టర్లను ఆవిష్కరించారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపులో భాగంగా నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో నిజామాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో "ఛలో ఢిల్లీ" పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినా బీసీల కుల గణన లేకపోవడం శోచనీయం అన్నారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వశాఖను పెట్టి బీసీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర కార్యదర్శి సత్యప్రకాశ్ అన్నారు. బీసీలకు ప్రమోషన్లల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు కరిపె రవిందర్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, సత్యప్రకాశ్, కరిపె రవింధర్, మాడవేడి వినోద్ కుమార్, కొయ్యాడ శంకర్, కోడూరి స్వామి, చంద్రమోహన్, సంజీవ్, విజయ్, బసవ కుమార్, మురళి, సాయిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు మరుగుదొడ్ల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం కొల్లూరు నాగారం గ్రామాలలో శనివారం ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థినిలు ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరంలో భాగంగా మహిళలకు మరుగుదొడ్ల ప్రాముఖ్యత, పరిసరాల పరిశుభ్రత, ఇతరత్రా అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మద్ది గంగాధర్, ఎంపీపీ దొడ్ల నీరజ వెంకటరామిరెడ్డి, ప్రత్యేక అధికారి గోపీనాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, జిపి కార్యదర్శి, తోపాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామస్తులు, యువకులు, పాల్గొన్నారు.

సిఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ సీఐగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సంపంగి సత్యనారాయణ గౌడ్ ను కాంగ్రెస్ నాయకులు శనివారం తన ఛాంబర్‌లో పూలమాల, శాలువాతో, ఘనంగా సన్మానించారు. శాంతి భద్రతల విషయంలో తమ వంతుగా సహకరిస్తామని గిరిజన నాయకుడు అంబర్ సింగ్, తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ తూప్రాన్ శంకర్ గౌడ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ తదితరులు, పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అధికారుల ప్రత్యేక హోదా

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి, ప్రత్యేక అధికారుల పాలన ద్వారా అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం ములుగు జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ నుండి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీ రాజ్ కమీషనర్ హనుమంత రావు లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో గ్రామ పంచాయతీల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, ఇందులో భాగంగా ప్రత్యేక అధికారుల పాలన ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రానున్న వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పూర్తి స్థాయిలో త్రాగునీరు అందించడంతో పాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా నిర్వహించేలాచర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నెల 7 నుండి 14 వరకు పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువతను భాగస్వాములను చేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీన సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినందున జిల్లాలోని 526 గ్రామ పంచాయతీకి మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామన్నారు. ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసుకొని పనిచేసే విధంగా బాధ్యతలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కార్యాచరణ రూపొందించి ప్రణాళికాబద్ధంగా అమలు చేసే విధంగా గ్రామీణ నీటి సరఫరా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి కుటుంబానికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ఉపాధి హామీ కూలీల శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, నర్సరీల నిర్వహణ, మొక్కల సంరక్షణ, డంపింగ్ యార్డ్ ల నిర్వహణ, వైకుంఠధామాల అభివృద్ధిపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఈనెల 7వ తేదీ నుండి 14 వరకు వరకు గ్రామ పంచాయతీలలో పారిశుధ్యంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి 15 నబాగా పనిచేసిన వారిని సన్మానిస్తామన్నారు. ప్రత్యేకాధికారులు పంచాయతీ చట్టంపై అవగాహన కలిగించుటకు ఈ నెల 5 న సమావేశం ఏర్పాటు చేసి గ్రామ పంచాయతి విధులు, చేపటి రావలసిన కార్యక్రామాలపై దిశా నిర్దేశం చేస్తామని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో పారిశుద్యం, మంచినీరు, పాత సామాను తొలగించడం, మంచి నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయడం, పచ్చదనం, మత్తు పదార్థాలు పట్ల యువత బానిసలు కాకుండా అవగాహన కలిగించడం వంటి పలు అంశాలతో పాటు గ్రామా పంచాయతీ భూముల పరిరక్షణపై అవగాహన కలిగిస్తామన్నారు. ఈ సమావేశంలో డీ ఆర్ డి ఓ సాయన్న, జెడ్పి సీఈఓ సాయ గౌడ్, డిపిఓ శ్రీనివాస్, పంచాయతి రాజ్ ఈ ఈ మురళి, మిషన్ భగీరథ ఈ ఈ రమేష్, ఎంపిడిఓలు, ఎంపిఓలు, మండల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

నేడే లైన్స్ క్లబ్ బాన్సువాడ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

లైన్స్ క్లబ్ ఆఫ్ బాన్సువాడ అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి హాస్పిటల్ కాంప్లెక్స్ లో ఆదివారం యశోద హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ బాన్సువాడ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ బాన్సువాడ అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, కార్యదర్శి కాచం శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి బెజగం వెంకటరమణ గుపా లు శనివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. న్యూరో, ఆర్తో, కార్డియాక్ జనరల్, సంబంధిత వ్యాధులపై ఉచితంగా పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని బాన్సువాడ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

సోమేశ్వర్ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన బారాస నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రానికి అతి సమీపంలో ఉన్న సోమలింగేశ్వర ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను శనివారం ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డితో కలిసి పరిశీలించిన బారాస రాష్ట్ర యువ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి. ఆయన వెంట ఆలయ కమిటీ ప్రతినిధులు విట్టల్, తదితరులున్నారు.

శ్రీ భక్త మార్కండేయ దీక్షాపరులకు బిక్ష ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోయగుట్ట గ్రామానికి చెందిన భక్తుడు గాజుల రాజేశ్వర్ ఆర్థిక సౌజన్యంతో శ్రీ రాజరాజేశ్వరి టు వీలర్ మల్టీ షో రూమ్ ఆవరణలో శనివారం శ్రీ భక్త మార్కండేయ దీక్షాపరులకు భిక్షను ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ దీక్షాపరులు, భక్తులు, కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

దైవదర్శనానికి వెళ్లి... అనంత లోకానికి...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలో గల తెలంగాణ తిరుమల తిరుపతి దేవాలయంగా పిలిచే బీర్కూరు మండలం వెంకటేశ్వర స్వామి దేవాలయం కు వెళ్లిన మీర్జాపూర్ గ్రామానికి చెందిన సబ్సిడీ హనుమాన్లు అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆటో బోల్తా పడి శనివారం మృతి చెందాడు. కూతురు పుట్టిన రోజు సందర్భంగా దేవస్థానం దర్శనం చేసుకొని ఆటోలో తిరుగు ప్రయాణంలో ఆటో బ్రేకులు ఫెయిల్ కావడంతో అది పల్టీ కొట్టడంతో కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలు కాగా ఉపాధ్యాయుడికి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కి ఎంపికైన శాంతినికేతన్ విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

ఈనెల 10వ తేదీ రోజు భద్రాది కొత్తగూడెంలో జరగబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు శాంతినికేతన్ విద్యార్థులు భార్గవ్ రెడ్డి(అండర్ 10) 300 మీటర్ల పరుగు పందెం, సాత్విక్ (అండర్ 8) 300 మీటర్ల పరుగు పందెం, స్నేహ వర్షిని అండర్ 8, 50 మీటర్ల పరుగు పందెంలో శ్రీనిక రెడ్డి అండర్ 12 విభాగంలో షాట్ పుట్, రాఘవి బెహరా (అండర్-8) విభాగంలో బ్రాడ్ జంప్ లో ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ మరియన్, ఉపాధ్యాయులు శ్రీధర్ పటేల్, నరేష్ పటేల్, దీపిక, మౌనిక వ్యాయామ ఉపాధ్యాయులు రాజు పటేల్, శివాజీ రాథోడ్లు అభినందించారు.

లయన్స్ క్లబ్ ఇండోర్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్, తెలంగాణ మల్టీ స్పెషాలిటి డెంటల్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిజామాబాదు నగరంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ జమాల్పూర్ రాజశేఖర్ విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి పేస్టులు అందజేశారు. దంతాల విషయంలో అజాగ్రత్త పనికి రాదని డాక్టర్ రాజశేఖర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి రోజు రెండు సార్లు దంతాలు శుభ్రం చేసుకోవాలన్నారు. దంత సమస్యలు ఉంటే సొంత వైద్యం చేసుకోకుండా డాక్టర్ ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు జిల్కర్ విజయానంద్, చింతల గంగాదాస్, ప్రోగ్రామ్ చైర్మెన్ అబ్బాయి లింబాద్రి, శిశు మందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, పాఠశాల ప్రభందకారిణి కమిటీ సభ్యుడు సుదర్శన్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో నామవరం విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

రికాబ్ బజార్ ఉన్నత పాఠశాలలో జరిగిన చెకుముకి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో తృతీయ స్థానంలో నిలిచిన నామవరం విద్యార్థులు పగడాల యామిని 10వ తరగతి, పగడాల సంతోష్ 9వ తరగతి, గరపాకుల ప్రణీత్ 8వ తరగతి .విద్యార్థులకు, అందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంకు అభినందనలు తెలియజేసినారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 04-02-2024

షబ్బీర్ అలీని కలిసి సన్మానించిన టీఎన్జీవోస్ అధ్యక్ష బృందం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉమ్మడి జిల్లాల టీఎన్జీవో కోఆర్డినేటర్, ఎంప్లాయిస్ జేఏసీ నిజామాబాద్ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర సచివాలయ అధికారిక కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వ సలహాదారులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా ఆయనను టీఎన్జీవోస్ పక్షాన ఘనంగా సన్మానించి శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ రెడ్డి, సాయిలు, కేంద్రభాద్యులు నాగరాజు, మచ్చుకూరి సతీష్, సలహాదారులు ఆకుల ప్రసాద్ ఉమ్మడి జిల్లాల టీఎన్జీవో కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

కాంగ్రెస్ తుంగతుర్తి నూతన ఎస్సీ సెల్ గ్రామ శాఖ కమిటీ

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేటజిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ గారి ఆదేశానుసారం తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్ గారి ఆధ్వర్యంలో తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎస్సీ సెల్ ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులు బొంకూరి రమేష్ , ఉపాధ్యక్షులు మల్లెపాక నగేష్ తడకమళ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి తడకమల్ల సైదులు, తడకమల్ల రాంబాబు, కోశాధకారి మరికంటి అశోక్, తడకమల్ల రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దంతలపల్లి సుందర్, తడకమల్ల వెంకన్న , సోషల్ మీడియా బొంకూరి రంజిత్ అన్నెపూరి పోషయ్య, ముక్యసలహా దారులు మల్లెపాక చంద్రయ్య, కొండగడుపుల ఎల్లయ్య, బొంకూరి రవి తప్పెట్ల శ్రీను, తడకమల్ల సుధాకర్, తడకమల్ల బాబు, మల్లెపాక శ్రీను ఈ కార్యక్రమంలో చింతకుంట్ల వెంకన్న మండల పార్టీ ఉపాధ్యక్షులు,బొంకురి జలంధర్ తడకమల్ల పరశురాములు, చింతకుట్ల విఠల్ మల్లెపాక నగేష్ ,తడకమల్ల నవీన్,తడకమళ్ళ కిరణ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడా సంఘాల బాధ్యులను సన్మానించిన సెపక్ తక్రా రాష్ట్ర అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన వివిధ క్రీడా సంఘాల బాధ్యులు ఉన్నత స్థానాలలో పదవులు సాధించడం పట్ల తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్షుడు నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి వారిని ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి అర్చరి అసోసియేషన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఈగ సంజీవరెడ్డిని, అదేవిధంగా జిల్లా రైకల్ షూటింగ్ అసోసియేషన్ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న బొబ్బిలి నరసయ్య టి యు డబ్ల్యూ ఐ జే యు స్టేట్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికయినా బొబ్బిలి నర్సయ్యను, జిల్లా సెపక్తక్రా అసోసియేషన్ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న గాధారి సంజీవరెడ్డి నిజామాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేటెడ్ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన గాదరి సంజీవరెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలియజేసి వారిని ఘనంగా సన్మానించారు. ఇలాంటి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, క్రీడారంగా అభివృద్ధి కోసం కృషి చేస్తూ జిల్లా క్రీడా రంగానికి పూర్వ వైభవం తీసుకొచ్చే దిశగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

షర్మిలపై అసభ్య పోస్టులపై స్పందించరా

షర్మిల సేవలను విస్మరించిన జగన్

మండిపడ్డ కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

హైదరాబాద్,ఫిబ్రవరి3 : షర్మిల రాజశే ఖర్ రెడ్డి కూతురు కాదు' అని ఆరోప ణలు చేస్తూ వచ్చిన పోస్టర్లపై కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... తల్లిని, చెల్లిని జగన్ దూరం పెట్టారని.. సొంత చెల్లికి అవమానం జరుగుతుంటే జగన్‌కు బాధ్యత లేదా అని ప్రశ్నించారు. షర్మిల, సునీతలపై జగన్‌కు గౌరవం లేదన్నారు. సొంత చెల్లెళ్ళపై ప్రేమ లేని జగన్ మహిళా సాధికారత అని ముచ్చట్లు చెబుతారని మండిపడ్డారు. షర్మిలపై విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. తనని బెదిరిస్తున్నారని వివేకా కూతురు బాధపడుతోందన్నారు. కాంగ్రెస్ లేకపోతే జగన్ ఎక్కడ ఉండేవారని వి.హనుమంతరావు ప్రశ్నించారు. షర్మిల రాజశేఖర్ రెడ్డి కూతురు కాదని ఆరోపణలు చేస్తూ పోస్టర్స్ వేస్తుంటే జగన్ సైలెంట్‌గా ఉండడం ఏంటని నిలదీశారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు షర్మిల అన్నకి సపోర్ట్ చేశారని.. ఆయన సిఎం కావడానికి తనవంతుగా ప్రచారంతో కృషి చేశారని అన్నారు.

క్యాన్సర్‌ను తొలి దశలో గుర్తిస్తే దానిని జయించవచ్చు

ప్రపంచ క్యాన్సర్ ఉత్సవంలో సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

క్యాన్సర్ వ్యాధిని తొలి దశలోనే గుర్తిస్తే తగిన చికిత్స పొంది ఆ క్యాన్సర్ను జయించవచ్చని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జిల్లా జడ్జి సునీత కుంచాల, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ (డి.యస్.ఎల్.ఎ) కార్యదర్శి పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ముందుగా మహిళా వైద్యులందరికీ జాతీయ మహిళా వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కాన్సర్ పై అవగాహన పెంచుకోవాలని, కాలానుగుణంగా క్రమం తప్పకుండా అన్ని రకాల పరిక్షలు చేయించుకోవాలని సూచించారు. అడగననే జిల్లా కోర్టు మహిళా ఉద్యోగులకు, జిల్లా ఫారెస్ట్ మహిళా ఉద్యోగులకు ఇక్కడ స్క్రీనింగ్ పరీక్షల ఏర్పాటు చేసినందుకు డాక్టర్ ప్రతిమ రాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ ప్రపంచంలో అతి వేగంగా వ్యాపిస్తున్న మహమ్మారి ఈ క్యాన్సర్ వ్యాధి అని, ప్రతి 6 మరణాలలో 1 క్యాన్సర్ మరణం ఉంటుందని, ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో సగానికి పైగా క్యాన్సర్ మరణాలు ఉంటాయని మేధావుల అంచనా అని తెలియజేశారు. ఉదయం లేవడం, వ్యాయామాలు చేసుకోవడం, దైనందిన పనులు ఎవరికీ వారే చేసుకోవడం వల్ల కూడా కొంత శారిరాక శ్రమ అవుతుంది అని సూచించారు. ఇక్కడికి వచ్చిన జిల్లా కోర్టు మహిళా ఉద్యోగులకు, జిల్లా ఫారెస్ట్ మహిళా ఉద్యోగులకు, ఆసుపత్రి మహిళా సిబ్బందికి మామో గ్రాఫ్ (దాదాపురూ. 3000/-) , పాప్ స్మియర్(దాదాపురూ. 5000/-) పరీక్షలను ఉచింతగా నిర్వహిస్తున్నామన్నారు.

క్యాన్సర్ పై అవగాహన కల్పించడం కోసం నిర్వహిస్తున్న క్యాన్సర్ దినోత్సవ సదస్సుల, రన్ లు క్యాన్సర్ రోగుల ను మానసికంగా దృఢపరచి క్యాన్సర్ ను జయించవచ్చని వారిలో నమ్మకాన్ని పెంచడానికి అని తెలియజేశారు. ఈ క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స పొంది క్యాన్సర్ ను జయించాలని సూచించారు. స్త్రీలలో గర్భాశయ, బ్రిస్ట్ క్యాన్సర్లను గుర్తించడానికి వారు తగిన పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. పురుషులలో పొగాకు వలన క్యాన్సర్ ఎక్కువ సంభవిస్తుందని, అందుకే ధూమపాన నిషేధంతో క్యాన్సర్ ను నివారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సరస్వతి, డాక్టర్ పూర్ణిమ, డాక్టర్ అనుపమ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధిహామీపథకం ప్రారంభించి 18 సంవత్సరాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పథకం ప్రారంభించి, పిబ్రవరి 2 వ తేదితో 18 సంత్సరాలు పూర్తైన సందర్భముగా, అధికారులు మండల కార్యాలయములో కేక్ కట్ చేసి వేదిక జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లాపరిషత్ ఛైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిరంతరంగా పూర్తి చేశారని ఉపాదిహామీ మండల స్థాయిలో, సక్రమంగా అమలు చేస్తున్నందుకు, ఎంపిడిఓ అధికారినికి, మండలస్థాయి అధికారులకు, గ్రామస్థాయి అధికారులు, ఇ జి ఎస్ సిబ్బందికి,జెడ్పి ఛైర్మెన్ శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే ఇపథకం నిరంతరంగ జరగాలని,పేదవారికి తిండి దొరుకుందన్నారు. దీనివల గ్రా అభివృద్ధికి తోడ్పాటు లభిస్తుందని అన్నారు.కార్యక్రమములో ఈయన తోపాటు ఎం ఆర్ ఓ షేక్ షబ్బీర్, ఎంపీడీఓ శ్రీమతి క్రాంతి, డిప్యూటీ తసీల్దార్ పద్మావతి,ఎంపిఓ ఓంకార్. ఆర్ ఐ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన..

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యుషన్ శ్రీమతి వైజయంతి, డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మీ నర్సయ్య ల ఆదేశాల మేరకు కోర్టు ప్రాంగణంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. శనివారం పట్టణంలోని కోర్టు సముదాయ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యుటర్ శ్యాంరావ్ పోలీస్ విచారణ పద్ధతులు, ఛార్జిషీటు తదితర విషయాల గురించి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్.సమ్మయ్య నేర పరిశోధన, సాక్షి దారుల చట్టాలు, కోర్టులలో వాటి పనితీరు గురించి అవగాహనా కల్పించారు. ఈ సమావేశంలో బోధన్ పట్టణ ఎస్ఐ పీటర్, బోధన్ కోర్టు సీడీఓ లక్ష్మణ్, సాయన్న, ప్రసాద్, తుకారం, రాములు, బాకార్ హుసేన్, లైజనింగ్ అధికారి శంకర్, చంద్రశేఖర్, శ్రీదేవి అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

మల్లు నందినీకి మద్దతుగా చింతకాని కాంగ్రెస్ నాయకులు

జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో నామవరం విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా దరఖాస్తు చేయడానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సతీమణి, అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క భారీ ర్యాలీగా బయలుదేరి వెళుతున్న సందర్భంగా చింతకాని నుండి కార్లలో కాంగ్రెస్ నాయకులు బయలుదేరి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, అభిమానులు కార్యకర్తలు చింతకాని మండల హెడ్ కోటర్ ఆధ్వర్యంలోభారీగా తరలి వెళ్లారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో వివేకానంద నగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బాషిపాక నాగమణి, యాదగిరి, సీనియర్ నాయకులు మూకయ్య డాన్ వెంకటేష్ తదితరులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

డివిజన్ అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తాం

కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

గోపినగర్ లో వివిధ సమస్యలపై పర్యటించి పరిశీలించిన కార్పొరేటర్

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి

రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శేరిలింగంపల్లి డివిజన్ గోపినగర్ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. సీసీ రోడ్డు పనులకు ఇరువైపులా ఉన్న ర్యాంపులను, అరువులను తొలగించి స్థానిక కాలనీ వాసుల సౌలభ్యం కొరకు రోడ్డు వెడల్పుగా ఉండుటకై ర్యాంపులను, అరువులను తొలగించాలని సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.రోడ్డు పనులను నాణ్యతతో నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లు ఆదేశించారు. కాంట్రాక్టర్లు నిర్మాణ పనులను జాప్యం చేయకుండా చూడాలని తెలిపారు. స్థానికులు అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని, అప్పుడే పనులు నాణ్యతగా జరుగుతాయని అన్నారు. రోడ్డు నిర్మాణాన్ని కాంట్రాక్టర్లు నాసిరకంగా చేపడితే ఫిర్యాదు చేయాలని ఆయన స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, సీనియర్ నాయకులు కేఎన్ రాములు, దాకయ్య గౌడ్, లీలానంద్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, శ్రీకాంత్ దేవులపల్లి, మహేందర్ సింగ్, నర్సింహా, దస్తగిర్, పైక్ రజాక్, నర్సింహా, సురేష్, గఫూర్, రియాజ్, ఉపేందర్, ముసలయ్య, రేణు, సాయి, సర్వేష్, మహిళా నాయకురాళ్లు దివ్య, నిరూప తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటాం ఎస్సై రాజేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం పరిధిలోని చిన్నమండవ గ్రామంలో మున్నేటి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనదారులపై ఉక్కుపాదం మోపుతామని ఎస్సై రాజేందర్ అన్నారు. చిన్నమండవ సమీపంలోని మునేటి నుంచి ఇసుక అక్రమ ఇసుక అక్రమంగా తరలించే అక్రమార్కులు ఒక రహదారి ఏర్పాటు చేశారు. ఇసుక తరలించే మునేటి ప్రాంతాన్ని ఎస్సై పరిశీలించి జెసిపి సహాయంతో గాడి కోట్టించడం జరిగింది. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసినట్లు తెలిస్తే వారిపై కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన ఇసుక రవాణా చేయడానికి ఎవరైనా గాడి పూడ్చినట్లయితే తెలిస్తే చట్టరితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటి శ్రీనివాస్, రెవిన్యూ సిబ్బంది రవి ,జానీ, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 04-02-2024

బాన్సువాడ లాడ్జిలో మైనర్ బాలికపై అత్యాచారం..

పోలీసులు అదుపులో నిందితుడు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

పాఠశాలకు తీసుకెళ్లి ఓ విద్యార్థిని పాఠశాలలో విడిచిపెట్టమని అప్పగించిన మైనర్ విద్యార్థిని లాడ్జిలో తీసుకెళ్లి హత్యాచారానికి ఒడిగట్టిన ఘటన బాన్సువాడ పట్టణంలో చోటుచేసుకుంది. విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలిక బాన్సువాడలో ఓ పాఠశాలలో చదువుతుంది. అదే గ్రామానికి చెందిన యువకుడు శనివారం బాన్సువాడకు వస్తుండగా ఆ బాలిక తండ్రి బాలికను ఆ యువకుడికి అప్పగించి పాఠశాలలో దించాలని పంపించగా ఆ క్రూర మృగం ఓ మైనర్ బాలికను చూడకుండా తాడుకోలు శివారులోని అంజి లాడ్జిలో తీసుకెళ్లి హత్యాచారానికి ఒడిగట్టాడు. అమ్మాయి కేకులు వేయడంతో చుట్టుపక్కల వారు 100 డయల్ కు సమాచారం అందించగా బాన్సువాడ పోలీసులు ఆ మైనర్ బాలికను ఆసుపత్రికి చేర్పించి, యువకుడ్ని అదుపులో తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. అందరు బాలికను హత్యాచారానికి పాల్పడ్డ ఆ క్రూర మృగాన్ని కఠినంగా శిక్షించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలి

ట్రేడ్ లైసెన్స్, నీటి పన్ను పై సమీక్షించిన మేయర్ దండు నీతూ కిరణ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో కమిషనర్ మకరంద్ తో కలిసి ట్రేడ్ లైసెన్స్, నీటి పన్ను పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ అధికారులతో మాట్లాడుతూ మున్సిపాలిటీకి రావలసిన బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలని, సుధీర్ఘకాలంగా పెండింగ్ లో ట్రేడ్ లైసెన్స్, యూసర్ చార్జెస్, నీటి పన్ను వసూలుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా అవసరాలను తీర్చటానికి ప్రజలకు మెరుగైన సదుపాయాలు కలిపించటానికి చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రజలు నిర్ణిత గడువులోగా ట్రేడ్ లైసెన్స్, యూసర్ చార్జెస్, నీటి పనులను చెల్లించి మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అస్సిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, అకౌంట్ ఆఫీసర్ సుధాకర్, మున్సిపల్ ఇంజనీర్ మురళి మనోహర్, సెక్రెటరీ శ్రీపాద రామేశ్వరం, మేనేజర్ జనార్దన్, ఎం.హెచ్.ఓ సాజిద్ అలీ, టౌన్ ప్లానింగ్ అధికారులు, డిప్యూటీ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలోని ఓ ఇంట్లో భారీ చోరీ ..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ లో గల ఓ ఇంట్లో చోరీ జరిగినట్లు పట్టణ సీఐ వీరయ్య తెలిపారు. శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బీరువాలో ఉన్న రెండున్నర తులాల బంగారు వస్తువులు, ఎనిమిది తులాల వెండి కాళ్ల పట్టీలు, 1,50,000నగదు, బయట ఉన్న మోపేడ్ బైక్ ను ఎత్తుకెళ్లినట్లు భాధితురాలు అరుణ ఫిర్యాదు చేసినట్లు సీఐ వీరయ్య తెలిపారు. భాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వీరయ్య తెలిపారు.

ఇంద్రవెల్లి సభతో బిఆర్ఎస్ నేతల కళ్లు బైర్లు

(మొదటిపేజీ తరువాయి)

ఎగురేస్తామన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇంతకన్నా దుర్మార్గం మరోటి ఉండదన్నారు. ప్రియాంక కాంగ్రెస్ అగ్రనేత అన్న విషయం కవిత తెలుసుకుంటే మంచిదన్నారు. ప్రియాంక కాలి గోటికి కూడా కవిత సరిపోదని మండిపడ్డారు. ఇంద్రవెల్లి సభ చూసిన బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక అక్కసు వెళ్ల గక్కుతున్నా రని విమర్శించారు. అందుకే విమర్వలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రియాంకది త్యాగాల కుటుంబం అయితే.. కవితది అమరుల త్యాగాల మీద రాజభోగాలు అనుభవిస్తున్నకుటుంబమని ధ్వజమెత్తారు.ఇంద్రవెల్లి సభ పార్టీ నిధులతో నిర్వహించాం.

.బీఆర్ఎస్‌లా ప్రజాధనం దుర్వియోగం చేయలేదని చెప్పారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని సొంత ఎస్టేట్ గా భావించి దోచుకున్నారని విమర్శించారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే స్తామని అక్కసు వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు. పదే పదే ప్రభుత్వాన్ని కూల్చేస్తామంటున్న బీఆర్ఎస్ కు ఎందుకంత అక్కసని ప్రశ్నించారు.

బిఆర్ఎస్‌ను బొందపెట్టడం ఆ ఇద్దరితోనే కాలేదు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వానిదేనన్నారు. తెలంగాణ రాక ముందు రాష్ట్రంలో 7,778 మెగావాట్ల విద్యుత్ ఉత్పతయ్యేదని.. రాష్ట్రం వచ్చాక విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు నిర్మాణం చేసి పదేళ్లలో 26వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. దేశంలోనే వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ సర్కారు చేసిన అభివృద్ధి చూసి ఓర్వలేక బీజేపీ, కాంగ్రెస్ అబద్దాలు ప్రచారం చేసి ప్రజలను మాయ చేశారని పేర్కొన్నారు.అబద్దాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైందన్నారు. గత ఎన్నికల్లో హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు 50వేల మెజారిటీ ఇచ్చారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా భారీ మెజారిటీ ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీలు చెప్పి ప్రజలను ఆగం చేసిందని, రైతు భరోసా రూ.15వేలు, సిలిండర్ రూ.500, మహిళలకు రూ.2500, కల్యాణలక్ష్మి ద్వారా రూ.లక్షతో పాటు తులం బంగారం, ఉచిత బస్సు, 200 యూనిట్ల కరెంటు, క్వింటాల్‌కు రూ.500 బోనస్, తదితర హామీలు ఇచ్చిందన్నారు. వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ ఇచ్చిన వాటిని అమలు చేయాలన్నారు. ఐదేళ్ల కాలంలో కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ఐదు పైసలు తేలేదని, కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకానికి ఇచ్చే నిధులను తానే తెచ్చానని బండి సంజయ్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికలు రాగానే బండి సంజయ్‌కి గ్రామాలు గుర్తొస్తున్నాయని, ఐదేళ్లుగా ఎంపీగా ఉండి ప్రజా సమస్యలను గాలికొదిలేశారన్నారు. ఎంపీగా ఉండి బండి సంజయ్ పార్లమెంట్ పరిధిలో ఒక్క నవోదయ పాఠశాల, ట్రిబుల్ ఐటీ తేలేక పోయాడన్నారు. తాను 2014 నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ పట్టణానికి స్టార్ట్ సిటీ హోదా తెచ్చి కేంద్రం నుంచి రూ.వెయ్యి కోట్లు మంజూరు చేయించి కరీంనగనగర్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు.

మరింత పటిష్టంగా భారత నావికా దళం

- ఐఎన్ఎస్ సంధాయక్ జాతికి అంకితం
- లాంఛనంగా ప్రారంభించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్

విశాఖపట్నం,ఫిబ్రవరి3 : భారత నావికాదళం రోజురోజుకూ మరింత పటిష్టంగా మారుతుందని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. హిందూ మహాసముద్రం, ఇండియన్ పసిఫిక్ ప్రాంతంలో ఏదైనా సంభవిస్తే, మొదటగా స్పందించేది మన ఇండియన్ నేవీ అని వెల్లడించారు. విశాఖపట్నంలో పర్యటిస్తున్న సందర్భంగా ఐఎన్ఎస్ సంధాయక్ ను రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితమిచ్చారు. నావల్ డాక్‌యార్డ్‌లో రాజ్‌నాథ్ సింగ్ ఐఎన్ఎస్ సంధాయక్‌ను శనివారం ప్రారంభించారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఇండియన్ నేవీ సామర్థ్యాన్ని, వాటి ప్రతిభను, ధైర్య సాహసాలను మెచ్చుకున్నారు. హిందూ మహాసముద్రం, ఇండో పసిఫిక్ ప్రాంతంలో భారత నావికాదళం ఇప్పుడు మరింత పటిష్టంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కెప్టెన్ ఆర్.ఎం.థామస్ సంధాయక్ నౌకకు కమాండింగ్ అధికారిగా వ్యవహరించనున్నారు.ప్రపంచ వాణిజ్యం గురించి చెప్పాలంటే.. హిందూ మహాసముద్రం ఎప్పటికీ ప్రధాన కేంద్రంగా, హాట్‌స్పాట్‌గా పరిగణిస్తారని పేర్కొన్నారు. హిందూ మహాసముద్రంలో గల్ఫ్ ఆఫ్ ఏడెన్, గల్ఫ్ ఆఫ్ గినియా మొదలైన చౌక్ పాయింట్లు ఉన్నాయి. వీటి ద్వారా పెద్ద మొత్తంలో అంతర్జాతీయ వ్యాపార లావాదేవిలు జరుగుతున్నాయి. అదే సమయంలో అక్కడ ప్రమాదాలు, బెదిరింపులు, దోపిడీలు జరిగే అవకాశం ఉందని.. కానీ వాటిని తిప్పికొట్టే సామర్థ్యం భారత నేవీకి ఉందన్నారు. భారత నావికాదళం ఇటీవల ఎన్నో రెస్క్యూ ఆపరేషన్‌లను విజయవంతంగా నిర్వహించిందన్నారు. సముద్ర దొంగల్ని, స్మగ్లింగ్‌కు పాల్పడే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని మరోసారి హెచ్చరించారు. ఈ విషయంపై భారత నేవీ ప్రతిజ్ఞ చేస్తోందన్నారు. ఇటీవల 80 మంది మత్స్యకారులను రక్షించామని ఐఎన్ఎస్ సంధాయక్ ను ప్రారంభించిన సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ గుర్తుచేశారు. వైజాగ్ నేవల్ డాక్‌యార్డులో జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్‌తో పాటు భారత నేవీ అధిపతి అడ్మిరల్ ఆర్.హరికుమార్, తూర్పు నౌకాదళ ప్రధాన అధికారి వైస్ అడ్మిరల్ రాజేశ్ పెందార్క, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.డ్రోగ్రాఫిక్ సర్వే జరిపేందుకు 'ఐఎన్ఎస్ సంధాయక్'ను రూపొందించారు. కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇవ్వడంతో కోల్‌కతాలోని గాడ్గన్‌రీచ్ షిప్ బిల్డింగ్ ఇంజినీర్స్ సంస్థ తాజాగా జాతికి అంకితం చేసిన ఐఎన్ఎస్ సంధాయక్ ను నిర్మించింది. 2019లో ఐఎన్ఎస్ సంధాయక్ నిర్మాణం పనులు చేపట్టగా.. 2021 డిసెంబరు 5న జలప్రవేశం చేయించారు. క్రమంగా పూర్తి స్థాయిలో నిర్మాణం పనులు కొనసాగించి తక్కువ సమయానికే ప్రాజెక్టు కంప్లీట్ చేసింది బీఆర్ఎస్ఈ. ఐఎన్ఎస్ సంధాయక్ 3,800 టన్నుల సామర్థ్యం కలిగి ఉంది. దీని పొడవు 110 మీటర్ల పొడు కాగా.. దీనిపై హెలిపాడ్, సర్వే టెక్నికల్ ఈక్విప్‌మెంట్స్, రెండు డీజిల్ యంత్రాలు అమర్చారు.

కాంగ్రెస్ రాగానే కరెంట్ పోతోంది

(మొదటిపేజీ తరువాయి)

తరుపున పోరాడడానికి బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ప్రజా పాలనలో అప్లై చేసుకున్న వారికి లబ్దిచేకూరే వరకు పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశా రు. కూకట్ పల్లి స్థానంలో గెలిచి బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించిందన్నారు. చీకటి ఉంటేనే వెలుతురు తెలుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన చూస్తే కాంగ్రెస్ పార్టీ పాలన అర్థం అవుతుందన్నారు. చిన్న పిల్లలు కూడా కాంగ్రెస్ పార్టీ హామీలను గుర్తు చేయాల్సిన బాధ్యత తమ పార్టీపై ఉందన్నారు. హైదరాబాదీ ఓటర్లు తెలివిగా అభివృద్ధికి ఓటేశారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ మధ్య తేడా కేవలం 1.8 శాతమేనని గుర్తు చేశారు హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా ఇవ్వలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి 39 స్థానాలు వచ్చా యన్నారు. ప్రజలు మనకు ప్రతిపక్ష హోదా ఇచ్చారని, ఆ బాధ్యత నెరవేర్చాల్సిన బాధ్యత తమ పార్టీపై ఉందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మీద సీఎంనోరు పారేసుకుంటు న్నాడని కేటీఆర్ ఆక్షేపించారు.తమకు నోరు ఉందని, వంద రోజుల వరకూ తామూ ఓపిక పడతామన్నారు.ఇప్పుడుహైదరాబాద్‌గల్లీల్లోకివాటర్ ట్యాంకర్లు వస్తున్నాయన్నారు.

తెలంగాణ రాకుంటే రేవంత్ ఎక్కడ?

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ తెచ్చిన మార్పు సున్నా అని హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు తిట్ల పురాణం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఇదేనా కాంగ్రెస్ పార్టీ తెచ్చిన మార్పు అని నిలదీశారు. రాష్ట్రంలో తిరోగమనం మొదలైందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్ అయ్యాయని చెప్పారు. అదానీతో కాంగ్రెస్ పార్టీ ఒప్పందాలు చేసుకున్నదని ఆరోపించారు. దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా తమ ప్రభుత్వం నామినేట్ చేస్తే గవర్నర్ తిరస్కరించారని హరీశ్ రావు ఆక్షేపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించగానే ఆమోదించారు. ఎవరు ఎవరు కుమ్మక్కయ్యారని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతలు బండి సంజయ్, ఈటల రాజేందర్ లను బీఆర్ఎస్ పార్టీ ఓడించిందని గుర్తు చేశారు. సీనియర్ సిటిజన్లకు ప్రకటించిన పెన్షన్ రూ.4000 కాదు కదా.. ఇప్పటి వరకూ ఇచ్చిన రూ.2000 పెన్షన్ కూడా ఇవ్వలేదని హరీశ్ రావు గుర్తు చేశారు. రోజూ కరంట్ ఆరుసార్లు పోతున్నదని ప్రజలు చెబుతున్నారని అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు అన్నీ ఇన్నీ కాదని, ఆరు లక్షల మంది ఆటో డ్రైవర్లను రోడ్ల మీదకు ఈడ్చారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రుణ మాఫీ హామీ సంగతేమిటని హరీశ్ రావు ప్రశ్నించారు. తిట్ల పురాణం తప్ప మీరు చేసిందేమిటని నిలదీశారు. రైతులకు రుణ మాఫీ హామీ ఏమైందన్నారు. ఈ నెల నుంచే రూ.4000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందని సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు చెబుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లాకు వెళ్లి రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పారని అన్నారు. కానీ మన్యాన్ని విష జ్వరాల నుంచి కాపాడింది బీఆర్ఎస్ అని గుర్తు చేశారు. అంతకుముందు హరీష్ రావు భద్రాచల రామయ్యను దర్శించుకున్నారు.

నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

తొమ్మిదో తేదీన గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ జరగనుంది. పదో తేదీన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. 12 నుంచి ఐదు రోజులపాటు సమావేశాలు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటైన తరువాత తొలిసారి బడ్జెట్ సమావేశాలను నిర్వహించనున్నారు. ఈ సమావేశాల్లో ప్రధాన పార్టీల నాయకులు వ్యవహారశైలి, వాడి, వేడి చర్చ జరిగే అవకాశముందని అంతా భావిస్తున్నారు. అసెంబ్లీకి ఎన్నికైన తరువాత గురువారం ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. నెల రోజులు కిందట నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన పాల్గొనలేదు. సర్జరీ తరువాత కేసీఆర్ కోలుకోవడంతోపాటు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం కూడా చేసిన నేపథ్యంలో.. ఆయన బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనే అవకాశముందని చెబుతున్నారు. మరోవైపు ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎండగడతామని ఇప్పటికే బిఆర్ఎస్ నేతలు ప్రకటించారు. ఈ క్రమంలో వారు కూడా ఎదురుదాడి చేసేందుకు వివిధ అంశాలపై సిద్ధం అవుతున్నారు.

గ్యాస్ పథకం ప్రారంభానికి ప్రియాంకను ఎలా ఆహ్వానిస్తారు

హైదరాబాద్,ఫిబ్రవరి3 : రూ.500లకే గ్యాస్ పథకం ప్రారంభానికి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంకాగాంధీని ఆహ్వానించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభ్యంతరం వ్యక్తంచేశారు. ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంకా గాంధీని ఏ హోదాలో ఆహ్వానిస్తారని ఆమె ప్రశ్నించారు. శనివారం కవిత మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకు పార్టీ నేతలను ఆహ్వానిస్తే నల్ల బెలూన్లు ఎగరేస్తామని స్పష్టం చేశారు. ఇంద్రవెల్లిలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. అమర వీరులకు కూడా కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంద్రవెల్లిలో ఉదయం ప్రభుత్వ కార్యక్రమం జరిగితే సాయంత్రం పార్టీ సభ నిర్వహించారని పేర్కొన్నారు. ఇదంతా ప్రజాధనం దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు. శుక్రవారం ఇంద్రవెల్లిలో జరిగిన సభ ఖర్చెంత అని నిలదీశారు. 'సీఎం రేవంత్ రెడ్డి చార్టర్డ్ ఫ్లైట్లలో ఢిల్లీకి వెళుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనల ఖర్చు ఎంతని ప్రశ్నించారు. తనకు కాన్వాయ్ అక్కర్లేదని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆయన కాన్వాయ్ హైదరాబాద్ నగరంలో వెళుతుంటే ట్రాఫిక్ జామ్ అవుతున్నదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. 'మేం పాలనను వికేంద్రీకరించాలని కోరుకున్నాం. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో కేంద్రీకరణ కోరుకుంటున్నది. ప్రజా దర్బార్ ఒక రోజు మురిపమే. సీఎం రేవంత్ రెడ్డి ఒక్కరోజే ప్రజా దర్బార్‌కు వచ్చారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పిన బాటనే కోరుకుంటున్నారు' అని అన్నారు.'ప్రతి రోజూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపై ఏడ్చే సీఎం రేవంత్ రెడ్డి.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో 22 కుటుంబాలకు పార్టీ టికెట్లు ఇచ్చారు. అటువంటప్పు కాంగ్రెస్ పార్టీది కుటుంబ పాలన కాదా?' అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి 'యూటర్న్ సీఎం' అని రాష్ట్ర ప్రజలంతా అంటున్నారని అన్నారు. ప్రభుత్వ హామీలపై 100 రోజుల తర్వాత ప్రజా క్షేత్రంలో ఖచ్చితంగా నిలదీస్తాం అని కవిత స్పష్టం చేశారు. కాంగ్రెస్‌పార్టీ ఇప్పటికైనా తప్పులు తెలుసుకోవాలన్నారు. అమరవీరులకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రూ. 500 గ్యాస్ పథకం ప్రారంభ కార్యక్రమానికి ప్రియాంక గాంధీని పిలుస్తామని అంటున్నారని, ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక గాంధీని ఏ హోదాలో పిలుస్తారని ప్రశ్నించారు. కనీసం సర్పంచ్‌గానైనా గెలిచారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక గాంధీని పిలిస్తే నల్ల బెలూన్లతో నిరసన తెలుపుతామని కవిత స్పష్టం చేశారు. కుటుంబ పాలన అని కేసీఆర్‌పై ఏడ్చిన కాంగ్రెస్ 22 కుటుంబాలకు టికెట్ ఇచ్చిందని కవిత ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నోటా ఇప్పటి వరకు జై తెలంగాణ అన్న మాట రాలేదని, అమరులకు కనీసం నివాళులు కూడా అర్పించలేదన్నారు. అమర జ్యోతి వద్దకు వెళ్ళే తీరిక కూడా లేదని విమర్శించారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో పెడతారా లేదా? అని ప్రశ్నించారు. బీసీ జనగణన చేయకుండా బీసీలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారన్నారు. ఇప్పటి వరకు మీరు చేసిన నియామకాల్లో ఎస్సీ, బీసీల వాట ఎంత అని నిలదీశారు. అందరినీ పిలిచినట్లే కంచ ఐలయ్యను తమ రౌండ్ టేబుల్ సమావేశానికి పిలిచామని కవిత అన్నారు. సీఎం దగ్గర మార్కులు కొట్టేయడానికి కంచ ఐలయ్య అలా మాట్లాడారని అన్నారు. అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా చేస్తామని కవిత స్పష్టం చేశారు. ఇకపోతే గత అరవై రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని కవిత అన్నారు. ముఖ్యమంత్రి నోట ఇప్పటివరకూ జై సోనియమ్మ అనే తప్ప జై తెలంగాణా అని ఒక్కసారి కూడా రాలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ సభల కోసం ప్రభుత్వ నిధులను ఖర్చు చేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలకు పార్టీ నేతలను ఆహ్వానిస్తున్నారని ఇది ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సోదరులు జిల్లా సమీక్షా సమావేశాల్లో ఏ హోదాతో పాల్గొంటున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీలో జ్యోతీరావు పూలే విగ్రహాన్ని పెడతారా పెట్టరా ముఖ్యమంత్రి తేల్చి చెప్పాలన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 04-02-2024

ఇంగ్లండ్‌ను ఉతికి 'ఆరే'సిన బుమ్రా

టీమిండియాకు 143 పరుగుల ఆధిక్యం

చెలరేగిన బుమ్రా, కుల్దీప్

డబుల్ సెంచరీతో కదం తొక్కిన యశస్వీ జైస్వాల్

తొలి ఇన్నింగ్స్‌లో 396 పరుగులకు భారత్ ఆలౌట్

ముగిసిన రెండో రోజు ఆట..

ఇంగ్లండ్ తో జరుగుతోన్న రెండో టెస్టులో టీమిండియా ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. విశాఖపట్నం డా. వై.ఎస్.రాజ శేఖరరెడ్డి ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియం వేదికగా జరుగు తోన్న ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ లో 253 పరుగులకు ఆలౌట్ అయ్యింది. దీంతో టీమిండియాకు 143 పరుగుల ఆధిక్యం లభించింది. ఇంగ్లండ్ తరఫున ఓపెనర్ జాక్ క్రాలే అత్యధికంగా 76 పరుగులతో ఇన్నింగ్స్ ఆడగా, కెప్టెన్ బెన్ స్టోక్స్ 47 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో టీమిండియా తరఫున మెరిసిన జస్ప్రీత్ బుమ్రా 6 వికెట్లు తీయగా, కుల్దీప్ యాదవ్ 3 వికెట్లు తీయగలిగాడు. రెండో టెస్టు మ్యాచ్ రెండో రోజు తొలి సెషన్ లో టీమిండియా తొలి ఇన్నింగ్స్ ను 396 పరుగులకు ముగించింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఇం గ్లండ్‌ను భారత బౌలర్లు చావు దెబ్బ తీశారు. జస్ప్రీత్ బుమ్రా విధ్వంసక దాడితో 55.5 ఓవర్లలో 253 పరుగులకే కుప్ప కూలింది ఇంగ్లండ్. దీంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 143 పరుగుల భారీ ఆధిక్యం సాధించింది. ఇంగ్లండ్‌లో జాక్ క్రాలీ 76, బెన్ స్టోక్స్ 47 పరుగులు చేశారు. జస్ప్రీత్ బుమ్రా టీమిండియా తరఫున అత్యధికంగా 6 వికెట్లు పడగొట్టాడు. టీమ్ ఇండియా 396 పరుగులకు సమాధానంగా బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లండ్ కు ఓపెనర్లు శుభారంభం అందిం చారు. ఓపెనింగ్ జోడీ జాక్ క్రాలీ-బెన్ డకెట్ 59 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. జాక్ క్రాలీ, ఆలీ పోప్ ఇద్దరూ రెండో వికెట్‌కు 55 పరుగులు జోడించారు. కానీ ఆ తర్వాత భారత జట్టు బౌలర్లు చెలరేగారు. జాక్ క్రాలీ, బెన్ స్టోక్స్ మినహా ఇంగ్లండ్ నుంచి ఎవరూ టీమ్ ఇండియా ఇచ్చిన 396 పరుగులకు సమాధానంగా ఇంగ్లండ్ తొలి 2 వికెట్లకు అర్ధ సెంచరీలు నమోదు చేసింది. ఓపెనింగ్ జోడీ జాక్ క్రాలీ-బెన్ డకెట్ 59 పరుగుల భాగస్వామ్యాన్ని నెల కొల్పా రు. జాక్ క్రాలీ మరియు ఆలీ పోప్ ఇద్దరూ రెండో వికెట్‌కు 55 పరుగులు జోడించారు. కానీ ఆ తర్వాత భారత జట్టు బౌలర్లు నిర్ణీత దూరంలో ఇంగ్లండ్ జట్టు వికెట్ తీసి త్వరగానే ఆలౌట్ చేశారు. జాక్ క్రాలీ, బెన్ స్టోక్స్ మినహా ఇంగ్లండ్ నుంచి ఎవరూ భారీ ఇన్నింగ్స్ లు ఆడలేకపోయారు. టీమిండియా ఓపెనర్ యశస్వీ జైస్వాల్ డబుల్ సెంచరీతో కదం తొక్కాడు. 277 బంతుల్లో 18 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 200 పరుగుల మార్క్ అందుకు న్నాడు. మరో వైపు ఇవాళ తొలి సెషన్ ప్రారంభమైన కాసేపటికే రవిచంద్రన్ అశ్విన్ (20) అవుట్ అయ్యాడు. కుల్దీప్ యాదవ్ తో కలిసి జైస్వాల్ ఇన్సింగ్స్ కొనసాగిస్తున్నారు. అయితే, యశస్వి జైస్వాల్ తన టెస్టు కెరీర్‌లో తొలి డబుల్ సెంచరీ సాధించాడు. తొలి రోజు భారత్ 6 వికెట్లకు 336 పరుగులు చేసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి యశస్వి జైస్వాల్ 179 పరుగులు, అశ్విన్ 5 పరుగులతో నాటౌట్‌గా ఉ న్నారు. భారత జట్టు తన స్కోరును 400 దాటించేం దుకు ప్రయత్నిస్తుండగా జైస్వాల్ తన మొదటి డబుల్ సెంచరీని సాధించాడు. ఇప్పటి వరకు షోయబ్ బషీర్, జేమ్స్ అండర్సన్ రెహాన్ అహ్మద్ తలో రెండు వికెట్లు తీసుకోగా.. టామ్ హార్ట్లీ ఒక్క వికెట్ తీసుకున్నాడు. ప్రస్తుతం భారత్ స్కోర్ 7 వికెట్ల నష్టానికి 382 పరుగులు చేసింది.

భారత్ ప్లేయింగ్ 11:

యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమన్ గిల్, శ్రేయాస్ అయ్యర్, రజత్ పాటిదార్, శ్రీకర్ భరత్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, ముఖేష్ కుమార్.

ఇంగ్లండ్ ప్లేయింగ్ ఎలెవన్:

జాక్ క్రాలే, బెన్ డకెట్, ఒల్లీ పోప్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్ (కెప్టెన్), బెన్ ఫోక్స్ (వికెట్ కీపర్), రెహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీ, షోయబ్ బషీర్, జేమ్స్ అండర్సన్.

బుమ్రా సరికొత్త చరిత్ర..

ఇంగ్లండ్‌తో రెండో టెస్టు సందర్భంగా టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా సరికొత్త చరిత్ర సృష్టించాడు. వైజాగ్ మ్యాచ్‌లో శనివారం నాటి ఆటలో ఆకాశమే హద్దుగా చెలరేగిన ఈ ఫాస్ట్‌బౌలర్.. అంతర్జాతీయ టెస్టుల్లో 150 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. అంతేకాదు.. అతి తక్కువ బంతుల్లోనే ఈ ఘనత సాధించిన భారత తొలి బౌలర్‌గా రికార్డుల కెక్కాడు. రెండో రోజు ఆటలో భాగంగా ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్(47)ను అవుట్ చేసి బుమ్రా ఈ ఫీట్ నమోదు చేశాడు. ఇక ఈ మ్యాచ్‌లో తన అద్భుత నైపుణ్యాలతో ఆకట్టుకున్న పేస్ గుర్రం బుమ్రా.. మొత్తంగా ఆరు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. కాగా రెండో రోజు ఆటలో భాగంగా జో రూట్‌తో వికెట్ల వేట మొదలుపెట్టిన బుమ్రా.. తర్వాత ఒలీ పోప్, జానీ బెయిర్ స్టో, బెన్ స్టోక్స్, టామ్ హార్ట్లీలను కూడా అవుట్ చేసి.. జేమ్స్ అండర్సన్‌తో ముగించాడు.ఇతర బౌలర్లలో స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్ మూడు, అక్షర్ పటేల్ ఒక వికెట్ తీయగా.. ఇంగ్లండ్ 253 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ క్రమంలో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన టీమిండియా ఆట పూర్తయ్యేసరికి 5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ 15, రోహిత్ శర్మ 13 పరుగులతో క్రీజులో ఉ న్నారు. ఇక అంతకుముందు టీమిండియా 396 పరుగుల వద్ద తొలి ఇన్నింగ్స్‌ను ముగించిన విషయం తెలిసిందే.

గాల్లోకి ఎగిరి, కళ్లు చెదిరే క్యాచ్..

అండర్ 19 ప్రపంచకప్ 2024 దక్షిణాఫ్రికాలో జరుగుతుంది. ఇందులో ఇప్పుడు సూపర్-6 రౌండ్‌లో జట్లు తలపడుతున్నాయి. ఇందులో ఒక మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు వెస్టిండీస్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ కెప్టెన్ స్టీఫెన్ పాస్కల్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా జట్టు 8 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. అయితే, ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ ఆటగాడికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ కెప్టెన్ స్టీఫెన్ పాస్కల్ క్యాచ్ పట్టడం ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. 42వ ఓవర్ చివరి బంతికి ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ రాఫెల్ మెక్‌మిలన్ శక్తివంతమైన షాట్ ఆడాడు. అప్పుడు పాయింట్ వద్ద నిలబడి పాస్కల్ గాలిలో ఎగిరి అద్భుతమైన క్యాచ్ పట్టాడు. ఈ క్యాచ్ చాలా ప్రమాదకరంగా ఉండడంతో ఆస్ట్రేలియా ఆటగాళ్లు సైతం ఉలిక్కిపడ్డారు. ఈ క్యాచ్‌కి సంబంధించిన వీడియోను ఐసీసీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

హాలీవుడ్ నటుడు డాన్ ముర్రే మృతి

సినీ పరిశ్రమలో మరో విషాదం చోటు చేసుకున్నది. ప్రముఖ హాలీవుడ్ నటుడు 'బస్ స్టాప్', 'నాట్స్ ల్యాండింగ్' చిత్రాల ఫేమ్ డాన్ ముర్రే కన్నుమూశారు. 94 ఏళ్ల డాన్ ముర్రే అనారోగ్యంతో మృతి చెందినట్లు అతని కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఇక డాన్ ముర్రే మరణ వార్తతో హాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో విషాదం అలుముకుంది. ఆయన మృతి పట్ల పలువురు హాలీవుడ్ ప్రముఖులు, ఆయన అభిమానులు సోషల్ మీడియా, ఇతర వేదికల ద్వారా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 1929 జూలై 31న లాస్ ఏంజెల్స్‌లో జన్మించిన డొనాల్డ్ పాట్రిక్ ముర్రే 1951లో తెరకెక్కిన 'ది రోజ్ టాటూ' అనే సినిమాతో చిన్న వయసులోనే హాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చాడు. ఇక తాను నటించిన 'బస్ స్టాప్' సినిమా అయితే డాన్ ముర్రే సినీ జీవితంలో ఆల్ టైమ్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది.

వివాదాలకు కేరాఫ్ పూనమ్ పాండే..

చనిపోయానంటూ చెప్పి వార్తల్లో ఉండడం ఒక్క పూనమ్ పాండేకు మాత్రమే చెల్లింది. వివాదాస్పద నటి పూనమ్ పాండే చనిపోలేదని, బతికే వున్నానని ఒక ప్రకటనలో చెప్పింది. సర్వైకల్ క్యాన్సర్ తో పూనమ్ పాండే చనిపోయిందని ఒక పోస్ట్ పెట్టిన సంగతి అందరికీ తెలిసిందే. ఆమె అంత పెద్ద పేరున్న నటి కాకపోయినా, వివాదాలతో ఎక్కువగా వార్తలో వున్న నటి. ఆమె క్యాన్సర్ తో చనిపోయింది అనే వార్త విని కొంతమంది సెలెబ్రిటీలు సంతాపం తెలియచేసారు. ఈరోజు ఆమె మళ్ళీ నేను బతికున్నాను అంటూ ఇంకో పోస్ట్ పెట్టి, ఇదంతా సర్వైకల్ క్యాన్సర్ మీద ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి అని చెప్పింది. ఆమె చేసిన పనికి నెటిజన్స్ నుండి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇదంతా ఒక చీప్ పబ్లిసిటీ అని నెటిజన్స్ ఆమెని ట్రోల్ చేస్తున్నారు. సర్వైకల్ క్యాన్సర్ మీద అవగాహన పెంచడం మంచిదే కానీ, ఇలా చీప్ పబ్లిసిటీ తో మాత్రం కాదు అని అంటున్నారు. పూనమ్ పాండే జీవితంలో ఇది కూడా ఇంకో వివాదంగా మిగిలి పోనుంది. ఆమెకి ఇప్పుడు సినిమా ఛాన్సులు లేవు, పేరు కూడా రావటం లేదు, అందుకని మళ్ళీ వైరల్ కావటానికి ఇదొక్కటే మార్గం అని ఈ సర్వైకల్ క్యాన్సర్ ని ఎంచుకొని చనిపోయినట్టుగా నాటకం ఆడింది అని అంటున్నారు. 2011లో భారతదేశం ప్రపంచ క్రికెట్ కప్ ని గెలిస్తే తాను నగ్నంగా స్టేడియంలో తిరుగుతానని ప్రకటించింది. అప్పుడు ఆమె వార్తల్లో వుంది వివాదంగా మారింది. ఆ మరుసటి సంవత్సరం ఐపీల్ జట్టు కొలకత్తా నైట్ రైడర్స్ జట్టు ఐపీల్ ట్రోఫీని గెలుచుకుంటే, అప్పుడు పూనమ్ పాండే సామజిక మాధ్యమంలో నగ్నంగా వున్న ఫోటో పెట్టి మళ్ళీ వివాదంలోకి ఎక్కింది. తన వైవాహిక జీవితం గురించి కూడా వివాదం రేపింది. తాను డేటింగ్ చేసిన అబ్బాయినే పెళ్లిచేసుకుంది, పెళ్ళైన కొన్నిరోజులకే అతనిమీద గృహ హింస నేరం పెట్టింది, మళ్ళీ అతనితో కలిసిపోయింది. తన పేరు మీద ఒక యాప్ ని విడుదల చేసింది, మళ్ళీ ఆ యాప్ ని డిలీట్ చేసింది. ఇలా ఎప్పుడూ వివాదంలో వుండే పూనమ్ పాండే ఈసారి ఈ సర్వైకల్ క్యాన్సర్ పేరుమీద చనిపోయినట్టుగా నిన్న లేదు బతికే వున్నాను అని ఈరోజు అంటూ ఇంకో వివాదం సృష్టించింది. ఇప్పటివరకు ఈమె జీవితం అంతా ఇలా వివాదాలతో సాగుతూ ఉండటం ఆశ్చర్యకరమైన అంశం.

శింబు,వరలక్ష్మి పెళ్లిపై ర్యూమర్స్

కోలీవుడ్‌లో మోస్ట్ బ్యాచిలర్ హీరో, హీరోయిన్ల జాబితాలో శింబు, వరలక్ష్మి శరత్‌కుమార్ ఉన్నారు. అయితే, వీరిద్దరు పెళ్లి చేసుకోబోతున్నారంటూ మూడు నాలుగు రోజులుగా వార్తలు చక్కర్లు కొట్టాయి. గతంలోనూ వీరిద్దరిపై ఇలాంటి వార్తలే వచ్చాయి. దీనికి బలమైన కారణం లేకపోలేదు. వీరిద్దరూ హీరోహీరోయిన్లుగా కలిసి నటించడం, సినీ నేపథ్యం కలిగిన కుటుంబాలకు చెందిన వారు కావడం, పైగా వీరి తల్లిదండ్రులు మంచి స్నేహితులవడంతో ఈ వార్తలు నిజమై ఉంటాయని భావించారు. పైగా, శింబు పుట్టిన రోజైన ఫిబ్రవరి 3న శుభవార్తను వెల్లడిస్తానని ప్రకటించారు. దీంతో వరలక్ష్మితో పెళ్లి గురించిన ప్రకటనే అయ్యింటుందని అంతా భావించారు. ఈ నేపథ్యంలో శింబు, వరలక్ష్మి ఈ వదంతులపై వేర్వేరుగా స్పందించారు. 'నేను, వరలక్ష్మి మంచి స్నేహితులం. నేను ఆమెను వివాహం చేసుకోవడం లేదు' అంటూ శింబు స్పష్టం చేస్తే.. 'శింబుకు నాకు పెళ్లి జరగడం లేదు. అతను నా స్నేహితుడు' అని వరలక్ష్మి శరత్‌కుమార్ క్లారిటీ ఇచ్చారు. దీంతో శింబు, వరలక్ష్మీ శరత్ కుమార్‌ల పెళ్లి అనే వదంతులకు ఫుల్‌స్టాప్ వారిద్దరే పెట్టేశారు. ఇక వీరిద్దరూ నటులుగా బిజీబిజీగా ఉన్నారు. రీసెంట్‌గా వచ్చిన 'హను-మాన్' (ఊజీనిబీ-ఓజీని) సినిమాతో వరలక్ష్మీ బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకుంటే.. కాస్త గ్యాప్ తర్వాత శింబు హీరోగా వరస సినిమాలు చేస్తున్నారు. శింబు హీరోగా యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ నిర్మించనున్న చిత్ర ఫస్ట్ లుక్‌ని తాజాగా విడుదల చేశారు. ఇక పెళ్లి అనే విషయంలోకి వస్తే.. వీరిద్దరి విషయంలోనూ పెళ్లి వార్తలు ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి. మరీ ముఖ్యంగా శింబు విషయంలో నిశ్చితార్థం వరకు వెళ్లి.. పెళ్లి ఆగిపోయిన రోజులున్నాయి. హీరోయిన్ హన్సిక తో శింబు పెళ్లి వ్యవహారం ఏమైందో అందరికీ తెలిసిందే. అలాగే ఇంకో ఇద్దరు ముగ్గురు హీరోయిన్ల పేర్లు కూడా శింబు విషయంలో ఆ మధ్య బాగా వినిపించాయి. వరలక్ష్మి విషయానికి వస్తే హీరో విశాల్ తో ఆమె పెళ్లి కూడా దాదాపు పీటల వరకు వెళ్లి ఆగిపోయింది. ఇప్పుడు కొత్తగా శింబు అంటూ ప్రచారాలు మొదలయ్యాయి. అయితే ఇద్దరూ వెంటనే స్పందించి.. ఆదిలోనే ఈ వార్తలకు బ్రేక్ వేశారు.

నా సినిమా చూండండి

ఏడుస్తూ వేడుకున్న సోహెల్

బిగ్ బాస్ ఇంట్లోకి వచ్చి బాగా పాపులర్ అయిన సోహెల్ సినిమా 'బూట్ కట్ బాలరాజు' విడుదలైంది, ఈ సినిమాతో అతను నిర్మాతగా కూడా మారాడు. శ్రీనివాస్ కోనేటి ఈ సినిమాకి దర్శకుడు, ఇందులో మేఘలేఖ కథానాయకురాలు, ఇంకో బిగ్ బాస్ ఫేమ్ సిరి హనుమంత్ కూడా ఇంకో కథానాయికగా కనపడుతుంది. కమెడియన్ సునీల్ ఈ సినిమాలో ఒక ముఖ్య పాత్రలో కనపడగా, ఇంద్రజ ఇంకో ముఖ్యపాత్రలో కనపడింది. ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. అయితే ఈ సినిమాకి అటు విమర్శకుల నుండి గానీ, ఇటు ప్రేక్షకుల నుండి గానీ అంత స్పందన లభించలేదు.

ఒక మల్టిప్లెక్స్ లో ఈ సినిమా చూడటానికి సోహెల్ వచ్చాడు. సినిమా అయ్యాక బయటకి వచ్చి కళ్ళనీరు పెట్టుకొని తన సినిమా చూడమని అందరికీ విజ్ఞప్తి చేసాడు. 'బిగ్ బాస్ లో వున్నప్పుడు వేలకొద్దీ కామెంట్స్ సోహెల్, సోహెల్ అంటూ పెట్టారు కదన్నా. ఇప్పుడేమైంది అన్నా, అందరూ వెళ్లండన్నా నా సినిమాకి, చూడండి అన్నా నా సినిమాని,' అని వేడుకుంటూ కళ్లనీళ్లు పర్యంతం అయ్యాడు. పక్కనే వున్న అవినాష్ సోహెల్ ని ఊరడిస్తూ కనిపించాడు. ఒక మంచి సినిమా తాను తీసాను అని, కుటుంబ సభ్యులు అందరితో చూసే విధంగా తన 'బూట్ కట్ బాలరాజు' సినిమా ఉంటుందని, అందుకే అందరూ వెళ్లి చూడాలి అని వేడుకున్నాడు. 'ముద్దు పె÷-టటె సీన్స్ చేసి చూపించాలా,' అని వాపోయాడు. తాను అలంటి సినిమా చెయ్యలేదని, చెల్లితోటి, అక్కతోటి, తమ్ముడు, చిన్నపిల్లలతో చూసే సినిమా చేశాను అని, అలాగే ఈ సినిమాకి ఉన్నదాంట్లో ఎంత చెయ్యాలో అంత చేసాను అని చెప్పుకొచ్చాడు. కంటెంట్ వున్న సినిమాని ఎలాగు ఎంకరేజ్ చేస్తారు, అలాగే తన సినిమాని కూడా చూడాలని చెప్పుకొచ్చాడు. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల్లో అందరూ థియేటర్ కి వెళ్లి తన సినిమా చూడాలని ఏడుస్తూ విజ్ఞప్తి చేసాడు. పక్కన వున్న అవినాష్ శనివారం, ఆదివారం వీకెండ్ వస్తోంది, అందరూ చూస్తారు నీ సినిమాని అని సోహెల్ ని సముదాయించాడు.

ఆదిపర్వంలో మంచులక్ష్మి నట విశ్వరూపం

సంజీవ్ మేగోటి దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'ఆదిపర్వం', ఇందులో మంచు లక్ష్మి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా ఐదు భాషల్లో నిర్మాణం జరుపుకుంటోంది. ఇది ఒక పీరియడ్ డ్రామా, కథా నేపథ్యం 1974 నుంచి 1992 మధ్య జరిగే కథ. ఈ సినిమాకి గ్రాఫిక్స్ వర్క్ చాలా అవసరమని అవి హైలైట్ గా నిలుస్తుందని చిత్ర నిర్వాహకులు చెపుతున్నారు. 'అమ్మోరు', 'అరుంధతి' చిత్రాల మాదిరిగా హై టెన్షన్ యాక్షన్ ఫిలింగా దక్షిణ భారత దేశంలోని అన్ని భాషలతోపాటు హిందీలో కూడా సిద్ధం అవుతోందని తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 04-02-2024

పట్టుబడిన నకిలీ మద్యం సీసాలను ధ్వంసం చేసిన ఎక్సైజ్ పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

చట్ట విరుద్ధంగా నకిలీ మద్యాన్ని తయారుచేసిన, అక్రమంగా తరలించిన కఠిన చర్యలు తప్పవని సరూర్నగర్ ఎక్సైజ్ సూపరిండెంట్ టి. రవీందర్రావు హెచ్చరించారు.ఒక బెల్టు షాపులో లభించిన చిన్న క్లూ తో ఒడిస్సా రాష్ట్రంలోని కటక్ అభయారణ్యంలో చట్టవిరుద్ధంగా మద్యం తయారీ పరిశ్రమను ఎక్సైజ్ పోలీసులు గుర్తించి సుమారు 8 కోట్ల ఆర్థిక నష్టాన్ని కలిగించి 358 కాటన్స్ మధ్యాహ్నం స్వాధీనం చేసుకున్న సంఘటన 2022 సంవత్సరం డిసెంబర్ నెలలో రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన విషయం విధితమే.ఈ క్రమంలో సరూర్నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ టి. రవీందర్ రావు సమక్షంలో హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ సిఐ టి. లక్ష్మణ్ గౌడ్, ఇబ్రహీంపట్నం సీఐ టి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పెద్ద అంబర్పేట్ లో 2022 సంవత్సరంలో స్వాధీనం చేసుకున్న 3 వేల లీటర్ల అక్రమ మద్యాన్ని మీడియా సమక్షంలో జెసిబి సాయంతో ధ్వంసం చేయడం జరిగింది. అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్న అనంతరం ప్రాథమిక రసాయన పరీక్షల అనంతరం ఈమధ్య సేవిస్తే ఆరోగ్యానికి హానికరమని భావించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ధ్వంసం చేయడం జరిగింది. దీంతోపాటుగా ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన ఒక్కో బస్తాలో 30 కేజీల నల్ల బెల్లం కలిగిన సుమారు 35 బస్తాల నల్ల బెల్లంను గౌరెల్లి మోసి నదిలో కలిపి వేయడం జరిగిందని ఎక్సైజ్ పోలీసు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ సిఐ టి. సత్యనారాయణ, ఎస్సైలు బి.వెంకన్న, యాదయ్య, హనుమంతు,సరళ, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

నగర మేయర్ పునుకొల్లు నీర

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. శనివారం ఖమ్మం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం మేయర్ అధ్యక్షతన, కమీషనర్ ఆదర్శ్ సురభి సమక్షంలో చేపట్టారు. సమావేశంలో ఇండస్ట్రియల్, కమర్షియల్ ఉపయోగార్థం నుండి నివాసయోగ్యం ఉపయోగార్థం కొరకు మార్పునకు సంబంధించి 6 అంశాలకు ప్రభుత్వ అనుమతికి ప్రతిపాదనలు సమర్పించడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సానిటేషన్ కమ్ మల్టీ పర్పస్ వర్కర్లకు వేతన పెంపుకు పరిపాలన అనుమతుల కొరకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ పారితోషకం చెల్లింపు, రిటైర్డ్ తహసీల్దార్, ఎంవిరాన్మెంటల్ ఇంజనీర్, హార్టికల్చర్ ఉద్యోగుల సేవలు పొడిగింపు, కమీషనర్ క్యాంపు కార్యాలయం అద్దె చెల్లింపు, డిఆర్ఎఫ్ సిబ్బంది కాల పరిమితి పొడిగింపు, వాణిజ్య ప్రాంతాలలో దుకాణాల నుండి చెత్త, భారీ ఘన వ్యర్థాల సేకరణ టెండర్ల ఆమోదం తదితర అంశాలపై కౌన్సిల్ చర్చించి ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నగరంలో కుక్కల బెడదపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్రాగునీరు ప్రతిరోజూ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేటర్లు తెలిపిన సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి, పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, కుక్కలకు స్టెరిలైజ్ చేసి, యాంటీ రాబిస్ వ్యాక్సిన్ వేసి, తిరిగి తెచ్చిన ప్రాంతంలోనే వదిలేయాలని నిబంధనలు ఉన్నట్లు తెలిపారు. 2021 సం.లో 1830 2022 సం.లో 1115 కుక్కలకు స్టేరిలైజ్ చేయగా, 2023 సం.లో 2600 కుక్కలకు చేసినట్లు, ఈ సంవత్సరం ఇంకా ఎక్కువ కుక్కలకు చేయనున్నట్లు తెలిపారు. ఎస్డీఎఫ్ క్రింద ప్రభుత్వం రూ. 50 కోట్లు మంజూరు చేయగా, రూ. 22 కోట్ల పనులు పూర్తయినట్లు, ఇంకనూ ప్రారంభం కాని పనుల విషయమై, ప్రభుత్వ అనుమతులు పొందిన పిదప చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. 2014 సంవత్సరంలో వినియోగం ప్రకారం అమృత్ ద్వారా త్రాగునీటి సరఫరా పనులు చేసినట్లు, ఇప్పుడు అమృత్ పథకం ద్వారా రూ. 200 కోట్లు వస్తాయని, విలీన గ్రామాలు, పైప్ లైన్ లేనిచోట, గ్యాప్స్ ఉన్న చోట పనులు పూర్తిచేయనున్నట్లు ఆయన అన్నారు.

అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలి

మండల తహసిల్దార్ జె.శ్రీనివాసులు

టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం

వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల(గ్రాడ్యుయేట్స్) నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటరుగా నమోదు కోసం ఫారం 18 లో దరఖాస్తు చేసుకోవాలని మండల తహసిల్దార్ జె శ్రీనివాసులు మండల విలేకరుల సమావేశంలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదుకు క్వాలిఫైడ్ తేదీ 01.11.2023 అనగా ఈ తేదీకి మూడు సంవత్సరాల ముందు 01.11.2020 నాటికి డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తర్ణులై ఉండాలి.ఈ ఓటును జనరల్ ఓటు హక్కు కలిగి(సాధారణ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన) ఉన్న మండలంలో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటుహక్కు వినియోగించుకున్నప్పటికీ ఇప్పుడు ఆ ఓటరు జాబితా చెల్లదు.అర్హత కలిగిన (గ్రాడ్యుయేషన్ కలిగి ఉండి నియోజకవర్గంలో సాధారణ నివాసియైన) ప్రతి ఒక్కరు నూతనంగా ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా దరఖాస్తుకు ఆఖరి తేది ఫిబ్రవరి 6లోగా తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలి. సీఈఓ తెలంగాణ వెబ్ సైటులో ఆన్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదుకు అర్హతలు:

గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో సాధారణ నివాసియై ఉండాలి. ఫారం-18లో ఓటరు యొక్క ఓటర్ కార్డు ,ఆధార్ వివరాలు నమోదు చేయాలి సంబంధిత పత్రాలకు గెజిటెడ్ అధికారితో సంతకం చేయించి తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

నేడు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

నేడు జాజిరెడ్డిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరగనున్నట్లుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరపాక సత్యం తెలియజేశారు.మండల పరిధిలోని అర్వపల్లి శ్రీరామ ఫంక్షన్ హాల్ లో నిర్వహించునట్లుగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరుకానున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు, తుంగతుర్తి నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్ మండల కేంద్రంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు యువజన కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దేశగాని చెన్నమల్లు మృతి.. సిపిఎం పార్టీకి తీరనిలోటు..

సిపిఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు దేశగాని చెన్నమల్లు మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం పార్టీ జాజిరెడ్డిగూడెం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కోడూరు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు దేశగాని చెన్నమల్లు (80) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి మృతదేహంపై అరుణ పతాకాన్ని కప్పి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడూరు గ్రామంలో సిపిఎం పార్టీ బలోపేతం కోసం దేశగాని చెన్నమల్లు చేసిన కృషి మరువలేనిదన్నారు. గ్రామంలో జరిగిన అనేక భూమి, కూలీ పోరాటాలలో భాగస్వాములు అయ్యారని గుర్తు చేశారు.చనిపోయేంతవరకు నీతిగా, నిజాయితీగా ఉంటూ ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఎర్ర జెండా వీడకుండా కమ్యూనిస్టు ప్రమాణాలు పాటిస్తూ ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని అన్నారు. ఆయన మరణం సిపిఎం పార్టీకి తీరనిలోటని నేటి యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రజా ఉద్యమాలలో భాగస్వామ్యం కావాలని కోరారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం మండల కమిటీ సభ్యులు శిగ వెంకన్న, సంపతి వెంకన్న,నిమ్మనగోటి అబ్బులు, ఎల్లంల ఐలయ్య, వజ్జే వినయ్, శిగ శ్రీనివాస్, నిమ్మనగోటి బిక్షం, వీరస్వామి తదితరులు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశ) కమిటీ చైర్మన్ నామా నాగేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశ) కమిటీ చైర్మన్ నామా నాగేశ్వరరావు అన్నారు. శనివారం డిపిఆర్సీ సమావేశ మందిరంలో దిశ కమిటీ సమావేశాన్ని చైర్మన్ నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ రహదారులు, పంచాయితీరాజ్, ఇర్రిగేషన్, విద్యుత్, మునిసిపల్, రైల్వే, డిఆర్డీఏ, వైద్య ఆరోగ్య, విద్య, పౌరసరఫరాలు, మైనింగ్, హౌజింగ్, బిఎస్ఎన్ఎల్, పోస్టల్, పరిశ్రమల శాఖలచే కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై చైర్మన్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ రహదారుల నిర్మాణంలో స్థానిక ప్రజల అవసరాల మేరకు ఎంట్రీ, ఎక్జిట్, అండర్ పాస్ లకు చర్యలు చేపట్టాలన్నారు. పనుల్లో వేగం పెంచాలని, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆయన తెలిపారు. రైల్వే లో ప్రోటోకాల్ పాటించడం లేదని, పనుల ప్రారంభం, ఇతర విషయాల గురించి సమాచారం ఇవ్వడం లేదని ఆయన నిలదీశారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు సరైన చర్యలు తీసుకొని, దిశ కమిటీ సమావేశానికి హాజరుకావాలని ఆయన తెలిపారు. ఏ ఏ ప్రాజెక్టులు ఏ ఏ దశలో ఉన్నది, ఎప్పటికి పూర్తి అయ్యేది వివరాలు సమర్పించాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకోవాలని, వారు అడిగే సమస్యలకు స్పందించాలని ఆయన తెలిపారు. పిఎంజిఎస్వై క్రింద 19 పనులకుగాను 8 పనులు పూర్తయినట్లు, పురోగతిలో ఉన్న పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. అమృత్ పథకంలో భాగంగా రూ. 273 కోట్లు మంజూరు ఈ, 227 కోట్లు విడుదల కాగా, 18 ఓవర్ హెడ్ ట్యా%శీ%కుల నిర్మాణం చేసినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ క్రింద 231 మందికి రూ. 913.01 లక్షలు అందించినట్లు తెలిపారు. జిల్లాలో 124007 కుటుంబాలకు ఉపాధి హామీ క్రింద పని కల్పించి, వేతనముగా రూ. 82.01 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. సమగ్ర శిక్ష క్రింద రూ. 307.10 లక్షలతో 32 పనులు పూర్తి చేశామన్నారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన క్రింద 29,890 మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, స్టవ్ లను, 17,421 మందికి ఉచితంగా ఎల్పిజి కనెక్షన్లను అందించినట్లు ఆయన తెలిపారు. జిల్లాకు సంబంధించి ఏ ఏ పనులు కేంద్ర ప్రభుత్వ పరిధిలో మంజూరుకు పెండింగులో ఉన్నాయో నివేదిక సమర్పించాలని, వాటి మంజూరుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, రైల్వే లు ప్రజల అవసరాలను గుర్తించాలని అన్నారు. గ్రానైట్ పరిశ్రమతో ఎంతో మంది యువత ఉపాధి పొందుతున్నారని, గ్రానైట్ పరిశ్రమ నుఆదుకోవాలన్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్ మాట్లాడుతూ జిల్లాలో రైల్వే అండర్ బ్రిడ్జిలు నీరు నిలిచి పోవడం వలన ప్రజలు అవస్థలు పడుతున్నారని వేలాంటి చరయ్యలు తీసుకొంటున్నారని ప్రశ్నించారు. రైల్వే అధికారులు ప్రోటోకాల్ పాటించాలని, చేపట్టే పనుల శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు ఎంపీ లచే చేయించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీవో విద్యాచందన, దిశ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, ఎంపిపిలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

దివ్యాంగులకు చేయూతనిస్తున్న ఖమ్మం ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం స్థానిక కృషి భవన్ రోడ్లోని డిఎన్ఎఫ్ సంస్థ కార్యాలయం, గణేష్ బోనాల నిలయంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్, 25 మంది దివ్యాంగులకు 3 లక్షల రూపాయలు విలువ చేసే వీల్ చైర్స్, ఎస్బిఐటి లో బీటెక్ చదువుతున్న ఒక పేద విద్యార్థినికి 50 వేల రూపాయలు విలువచేసే లాప్ టాప్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగులకు, విద్యార్థులకు, మహిళలకు ఎన్నారై ఫౌండేషన్ వారు వివిధ రకాల సేవలతో వారి జీవితాల్లో వెలుగులు నింపటం అభినందనీయమ న్నారు. దివ్యాంగులకు దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం వల్ల దివ్యాంగుల జీవితాలకు లబ్ధి చేకూరుతుందని, ఫౌండేషన్ వారు చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను ప్రస్తావించారు. ఎన్నారై ఫౌండేషన్ ప్రారంభించిన నాటి నుంచి జిల్లా వాసులైన అనేకమంది ఎన్నారైలు తమ వంతు సాయం అందించడం వల్ల సేవా కార్యక్రమాలు చేశామని, ఈ విధంగా మాతృభూమి రుణం తీర్చుకునే అవకాశం తమకు కలిగిందని ఎన్నారై ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బయ్యన బాబురావు తెలిపారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఎన్నో సేవా కార్యక్రమం చేయడానికి మాకు అవకాశం దొరికిందని, ఇంకా సుమారుగా వందమంది దివ్యాంగులకు వీల్ చైర్లు అందించడానికి సిద్ధం చేశామని ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బోనాల రామకృష్ణ బండి నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో 54 డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, ఫౌండేషన్ బాధ్యులు మిక్కిలినేని నరేంద్ర చౌదరి, కోశాధికారి పసుమర్తి రంగారావు, కొంగర పురుషోత్తమరావు, కురివెళ్ల ప్రవీణ్, అన్నం శ్రీనివాసరావు, వాసిరెడ్డి శ్రీనివాస్, కళ్యాణపు సాంబశివరావు, అంబేత్కర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, పద్మిని, వాసిరెడ్డి అర్జునరావు, ముదాలగర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్లు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

జిల్లా మాల మహా వారియర్స్ జిల్లా అధ్యక్షుడు గండమల్ల ఎల్లయ్య

వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కోసం అర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూర్యాపేట జిల్లా మాల మహా వారియర్స్ జిల్లా అధ్యక్షుడు గండమల్ల ఎల్లయ్య అన్నారు. శనివారం ఒక ప్రకటనలో తెలుపుతూ ప్రభుత్వ ఉద్యోగులు టీచర్లు గ్రాడ్యుయేట్లు ఓటరు నమోదు చేసుకోవాలని నవంబర్ 20 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులని గత గ్రాడ్యుయేట్లు ఎన్నికల్లో ఓటు హక్కుని వినియోగించుకున్న వారు కూడా మళ్లీ ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఫిబ్రవరి 6 చివరి తేదీ అని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మెగా జాబ్ మేళా ను నిర్వహించడం చాలా సంతోషం

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

యువత మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకుని, ఉద్యోగావకాశాలు పొందాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో తెలంగాణ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. మెగా జాబ్ మేళాను కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేలాదిమంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు వివిధ కంపెనీలు మెగా జాబ్ మేళాను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, మెగా జాబ్ మేళాకు వచ్చినవారు ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066